ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
గురువారం 29-1-2026 పేజీలు : 16

### అదనపు కమిషనర్ పర్యవేక్షణలో దుండిగల్ సర్కిల్‌లో
## శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు



2 లో...

# హుస్నాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత నాది

హుస్నాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది

హుస్నాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురాలి

మంత్రులసమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రంజితవెంకన్న

ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేరిన వివిధ పార్టీల నాయకులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కేజేఆర్ గార్డెన్స్ లోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ కి చెందిన బిఆర్ఎస్,బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి.



6 లో...

ఎన్నికల విధులకు గైర్హాజర్ అయిన

# హెచ్.ఎం సస్పెన్షన్

నిజామాబాద్, జనవరి 28 : ( విజిల్ ఆంధ్ర) ఎన్నికల విధులకు గైర్హాజర్ అయిన ఆర్మూర్ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజారెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆర్మూర్ లోని 4, 5, 6 వార్డుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్.ఓ)గా హెచ్.ఎం వనజా రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అయితే ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా ఎన్నికల విధులకు గైర్హాజర్ అయ్యారని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి తెచ్చారు. ఎన్నికల విధులకు గైర్హాజర్ కావడాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్, సదరు ప్రధానోపాధ్యాయురాలు వనజారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## పిట్లం హైవేపై డీసీఎం బోల్తా

పిట్లం/ జనవరి28( విజన్ ఆంధ్ర): పిట్లం జాతీయ రహదారి--161పై బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాందేడ్ వైపు నుంచి హైదరాబాద్ వైపుకు పైపుల లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనం గద్దగూడు తండా సమీపంలో రోడ్డుమధ్య ఉన్న మీడియన్ లోకి పడి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ కు, హెల్పర్ కు ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న హైవే సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## మొదటి రోజు నామినేషన్ నిల్...

బోధన్, జనవరి28 (విజన్ ఆంధ్ర) : బోధన్ పురపాలక సంఘం ఎన్నికలకు సంబందించిన నామినేషన్ల స్వీకరణ రిటర్నింగ్ అధికారులు బుధవారం ప్రారంభించారు. మొదటి రోజు నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఈ నెల 28న బుధవారం పట్టణములోని మొత్తం 38 వార్డులకు గాను ఏ ఒక్క వార్డుకు కూడా నామినేషన్ దాఖలు కాలేదని మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

### నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

### వేములవాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్నగారి మాధవి లత

గత ఎన్నికల్లో 28 వార్డులో స్వల్ప తేడాతో ఓటమి

కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

7 లో...



### యువకుడి వినూత్న ఆలోచనకు ప్రశంసలు

సొంత నగదుతో హెల్మెట్ ల పంపిణీ

వాహనదారులకు అవగాహన

5 లో...

### పోక్సో కేసు నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష

-రెండు లక్షల రూపాయలు జరిమానా

190000 రూపాయలు బాధితురాలికి, 10000 ప్రభుత్వానికి పరిహారం

13 లో...

### నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలని

అధికారులకు దిశా నిర్దేశం


2 లో...

## విజన్ ఆంధ్ర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన పినపాక తహసిల్దార్...



పినపాక,జనవరి28(విజన్ ఆంధ్ర): విజన్ ఆంధ్ర దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్?ను పినపాక తాసిల్దార్ గొంది గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ప్రజా సమస్యలను వెలుకి తీస్తూ అధికారులకు చేరవేయడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని తెలిపారు. నేటి పోటీ పత్రికా రంగంలో విజన్ ఆంధ్ర పత్రిక ప్రజల మన్ననలను పొందుతూ నిష్పక్షపాత వార్తలతో ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి, ప్రజాసమస్యలపై స్పందిస్తూ సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని విజన్ ఆంధ్ర పత్రిక కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బిల్లా నాగేంద్రబాబు, విజన్ ఆంధ్ర ప్రతినిధి కొంపెల్లి సంతోష్, గాడుదుల దిలీప్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివ స్వాముల ప్రత్యేక పూజలు



తెలకపల్లి, జనవరి 28 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలో బుధవారం శ్రీశైలం క్షేత్రం శ్రీ భ్రమరాంబదేవి మల్లికార్జున స్వామికి,మండల దీక్ష చేపట్టిన శివ స్వాములు భక్తి శ్రద్ధలతో గురుస్వాములు యాదయ్య చారి, శంకరాచారి, లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,కన్నె స్వామి రెడ్డపాకుల గురుఈశ్వర్ తన నివాసం లో స్తోత్రాలు చదువుతూ, మంత్రో చరణాల మధ్య స్వామివారి విగ్రహాలు, చిత్రపటాలను పూల మాలలతో అలంకరించి అభిషేకాలు, శివార్చనలు, భజనలు, తదితర ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, పూజలు అనంతరం మండల దీక్ష చేపట్టిన శివ స్వాములు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు భరత్ కుమార్ ,సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపిటిసి రెడ్డపాకుల రమేష్ ,హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సల్వాచారి,వార్డు మెంబర్ ఎల్ల స్వామి, నాయకులు ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్



నిజామాబాద్, జనవరి 28 : (విజన్ ఆంధ్ర )మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ మున్సిపల్ జోన్ ఆఫీసు, ఫులాంగ్ టీటీడీ కల్యాణ మండపం, గౌతంనగర్, గోల్ హనుమాన్ వాటర్ ట్యాంక్, బడా బజార్ వాటర్ ట్యాంక్ తదితర కేంద్రాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. టీ.పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, స్థానిక అధికారులు ఉన్నారుర్య సంజీవరెడ్డి వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసి రూ 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అంత్యక్రియల నిమిత్తం మతుడి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. మతుడి కుటుంబానికి అంత్యక్రియల ఖర్చు ఆర్థిక భారం కాకూడదని ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భరత్ భూషణ్ రెడ్డి, మొగులయ్య, రాములు, యాదయ్య, భూమయ్య, శివయ్య, నవీన్, శ్రీశైలం, కిష్టయ్య, వీరన్న, మల్లేష్, విట్టల్, తదితరులు ఉన్నారు.

## అదనపు కమిషనర్ పర్యవేక్షణలో దుండిగల్ సర్కిల్‌లో

# శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు

దుండిగల్, జనవరి 28 (విజన్ ఆంధ్ర): దుండిగల్ సర్కిల్–59లో జీహెచ్ఎంసి అదనపు కమిషనర్ జీ. శ్రీజన బుధవారం శానిటేషన్ కార్యక్రమాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఉదయం నుండే ప్రధాన రోడ్లు, చౌరస్తాలు, జంక్షన్ పాయింట్లను పూర్తిగా శుభ్రం చేయడానికి అధికారులు కృషి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీజన మాట్లాడుతూ చెత్తను రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేసిన వారిపై జరిమానాలు వేయాలన్నారు. ఇంట్లో తడి, పొడి చెత్త వేర్వేరు చేసి, జీహెచ్ఎంసి స్వచ్ఛ ఆటో ద్వారా సేకరించాలన్నారు. ఈ నియమాలు పాటించని వారిపై కఠినమైన జరిమానాలు విధిస్తామని స్పష్టంగా తెలిపారు. అదనంగా, రోడ్ల పక్కల చెట్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించడం, చెత్త నిల్వ చేసే ప్రదేశాలను గుర్తించడం వంటి చర్యల ద్వారా శుభ్రతను నిరంతరం కాపాడాలని సూచించారు. వ్యాపార సంస్థలు, హోటల్స్, షాపులు ఎలాంటి ప్లాస్టిక్ ఉపయోగించరాదు అని కూడా కమిషనర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ ఉపకమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, శానిటేషన్ విభాగం అధికారులు అన్వేష్ రెడ్డి, అశోక్ కుమార్, సానిటరీ పరిశీలకుడు సుభాష్, పర్యావరణ ఇంజనీరు సాత్విక్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కమిషనర్ పర్యవేక్షణలో చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ చర్యల వల్ల, దుండిగల్ సర్కిల్?లో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన పరిసరాలు ఏర్పడతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై, చెత్త వేయకపోవడం, శుభ్రతను కాపాడడంలో ముందుకు రావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## విజన్ ఆంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై నవీన్ కుమార్

అనంతగిరి, జనవరి 28 (విజన్ ఆంధ్ర): వార్త సమాచారం వేగంగా అందించడంలో విజన్ ఆంధ్ర ముందుంటుందని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. పోలీస్ కార్యాలయాల్లో విజన్ ఆంధ్ర దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వానికి ప్రజలకి వారిదల మంచి కథనాలు అందించాలని కాంక్షిస్తూ విజన్ ఆంధ్ర యాజమాన్యానికి,రిపోర్టర్ గరిదేపల్లి రాము కు శుభాకాంక్షలు తెలిపారు. మీడియా రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకొని మెరుపు వేగంతో వార్తల అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న విజన్ ఆంధ్ర దినదినాభివృద్ధి చెంది మరిన్ని సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింగారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

### ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం

నిజామాబాద్, జనవరి 28 : (విజన్ ఆంధ్ర )ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని కంఠేశ్వర్ మున్సిపల్ జోన్ ఆఫీసు, టీటీడీ కళ్యాణ మండపంలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా కొనసాగుతున్న నేపథ్యంలో బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా



టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్/వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని సూచించారు. అయితే ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే డివిజన్/వార్డు కు చెందిన ఓటరు అయి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరు కూడా ఎలాంటి అపోహలు, సందేహాలకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తదితరులు ఉన్నారు.

# 14వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా గుంటుకు శిరీష రాజు నామినేషన్



**- ప్రజా సేవ కోసమే మళ్ళీ వస్తున్నా.. ఆశీర్వదించండి**

**- కౌన్సిలర్ అభ్యర్థి గుంటుకు శిరీష రాజు**

గజ్వేల్, 28 జనవరి 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల కోలాహలం మొదలైంది. ఇందులో భాగంగా బుధవారం నాడు 14వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గుంటుకు శిరీష రాజు తన నామినేషన్?ను దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు, వార్డు నాయకులు మరియు ప్రజలతో కలిసి స్థానిక సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గజ్వేల్ ఐఓసీ కార్యాలయంలోని రిటర్నింగ్ ఆఫీసర్?కు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గుంటుకు శిరీష రాజు మాట్లాడుతూ గతంలో వార్డు ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి కౌన్సిలర్?గా గెలిపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి, ప్రజా సేవ కోసం మళ్ళీ మీ ముందుకు వస్తున్నామన్నారు. వార్డు ప్రజలు మరోసారి మమ్మల్ని ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక



గాదిగూడ,జనవరి 28( విజన్ ఆంధ్ర): మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2024-2025 మే వరకు ఉపాధి హామీ కింద వివిధ రకాల పనులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 4వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. బృందాలతో ఈ నెల 27 తేదీ వరకు డీఆర్పీలు, ఎస్?ఆర్పీలు,వీఎస్?లు గ్రామాల్లో పనులను తనిఖీ చేశారు. పనుల్లో అవకతవకలను వెల్లడించారు. ఈ సందర్భంగా పిడి రవీందర్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడిషనల్ డిపిఓ కుటుంబారావ్,ఏడిపి గజానంద్,ఎస్ ఆర్పీలు బదులు నాయక్,ఎంపీడీఓ శ్రీనివాస్,ఏపిఓ సితిన్,టిఏలు,పీల్డ్ అసిస్టెంట్ లు విఎస్ లు, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ అమలు –

## పోతుగల్‌లో మూడు తాండాలకు తాగునీటి భరోసా

**- దాత సహకారంతో మూడు కొత్త బోర్ల పనులు ప్రారంబం**

**- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**



షాబాద్: జనవరి 28(విజన్ ఆంధ్ర) : పోతుగల్ గ్రామపంచాయతీ పరిధిలోని తండల ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ, దాత మహమ్మద్ ముక్రమ్ షరీఫ్ సహకారంతో సర్పంచ్ పామెన నర్సింలు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి చెందిన మూడు తాండాల్లో మూడు కొత్త బోర్లను వేయించేందుకు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నేరెట్ల సావిత్రి, గ్రామ కార్యదర్శి అశోక్?తో పాటు వార్డు సభ్యులు కేశవల్లి కరుణాకర్ రెడ్డి, మూడవత్ గోపాల్, కుమ్మరి చంద్రశేఖర్, విస్లావత్ తారాసింగ్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు పీరంపల్లి యాదయ్య, కావలి శ్రీనివాస్, కేతావత్ బాల్య నాయక్, కేతావత్ కిషన్ నాయక్, సయ్యద్ మోసిన్, సయ్యద్ ఆసిఫ్ అలీ, సయ్యద్ నవాజ్, పామెన రాజు, నేరెట్ల నరేందర్, కామారెడ్డి విజయ్ కుమార్, కేతావత్ సంజు ప్రసాద్ నాయక్, కేతావత్ నాగేష్, నాగరకుంట మహేందర్, రాజ్ కుమార్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా గ్రామపంచాయతీ పాలన కొనసాగుతుందని తెలిపారు. ముఖ్యంగా తాండాల ప్రజల దాహార్తిని తీర్చే ఈ నిర్ణయం గ్రామాభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మూడు తాండాల్లో బోర్ల పనులు ప్రారంభం కావడంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశ ప్రజల్లో వ్యక్తమైంది. ఎన్నికల హామీని మాటలకే పరిమితం చేయకుండా కార్యరూపం దాల్చేలా చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, అలాగే దాత మహమ్మద్ ముక్రమ్ షరీఫ్?కు తాండాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కప్ప రజిత భాస్కర్ నామినేషన్



గజ్వేల్, 28 జనవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కప్ప రజిత భాస్కర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాము పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. వార్డులోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. 1వ వార్డు ప్రజలు తమను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దయ్యాల యాదగిరి, కప్ప శేఖర్, కప్ప మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# భూమి పత్రాలు పడిపోయాయని ఆందోళన

నార్నూర్,జనవరి 28(విజన్ ఆంధ్ర):అదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని కోత్తపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ మాయావతి, తండ్రి దత్తారాం భూమి పత్రాలు పడిపోయయని ఆందోళన చెందుతుంది. తేదీ: 22-01-2026 గురువారం నార్నూర్ నుండి హస్నాపూర్ (ఉ-రోడ్) వరకు షేర్ ఆటోలో ప్రయాణించుచుండగా ఎక్కడికో పడిపోయినట్లు తెలిపారు. ఆదిలాబాద్ (ఖ) గ్రామానికి సంబంధించిన సర్వే నం: 346 ఉంది అన్నారు. ఎవరైకైనా ఈ భూమి పత్రాలు దొరికితే 7893631552 నంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

# పది సంవత్సరాల నుంచి నువ్వే రాజ్యం చేస్తున్నావ్ యావవర్ రోడ్ వెడల్పు ఎక్కడ జీవన్ రెడ్డి



జగిత్యాల ఆర్ సి జనవరి 28 (విజన్ ఆంధ్ర) ఏమ్మెల్యే సంజయ్ చేసిన అవినీతి పై ఉన్నది మాట్లాడితే ఉలిక్కి పడ్డట్టు ఎందుకు అని వాపోయారు జీవన్ రెడ్డి జగిత్యాల మున్సిపల్ అవినీతి 16 మంది మున్సిపల్ కమిషనర్ లు మారారు. 5 సంవత్సరాల కాలంలో 16 మంది మారటం దేశంలో ఎక్కడ జరగలేదు. 8 మంది మున్సిపల్ కమిషనర్ లు జైలు పాలు అయింద్రు. మీరు ఎన్నుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ కూడా మీ వేధింపులు తట్టుకోలేక తన పదవికి రాజీనామా చేశారు. కేవలం కౌన్సిలర్ స్థానం బలహీన వర్గాలకు మహిళలకు స్థానం ఉండాలని చూస్తే మీరు ఆ స్థానంలో వారు ఉండకుండా చూశారు. వైస్ చైర్మన్ ను మహిళలకు , బలహీన వర్గాలకు ఎన్నుకోబడ్డ స్థానంలో వల్ల హక్కులను కళారస్తు మీరు ఎల్ ఎల్ గార్డెన్ 60 ఫీట్స్ రోడ్ నిర్మాణం నేను గత కొన్ని సంవత్సరాలుగా అందరూ కలెక్టర్ లతో చర్చించిన. నేను రోడ్ అడ్డుకుంటున్న అని నా మీద ఆరోపణ చేస్తున్నాడు.. 10 సంవత్సరాల కాలం నుండి కూడా నువ్వే రాజ్యం చేస్తున్నావు. నీకు ఎవరు అడ్డువచ్చారు. రాజకీయంగా మాట్లాడితే వాస్తవానికి అనుగుణంగా ఉండాలి. యావర్ రోడ్ ను నేను అందరిని ఒప్పించి మెప్పించి రోడ్ వెడల్పును విస్తరణ చూపించిన. కొన్ని చేయగల్గిన కొన్ని చేయలేకపోయినా. ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంబోచవం చేసి 2 సంవత్సరాలు గడుస్తుంది ఇప్పటికీ దాన్ని వినియోగంలోకి రాలేదు దానికి కాంట్రాక్ట్ బిల్లు రాలేదు అని దానిని సిమెంట్ గోదాం గా మారుస్తారా..బిల్లు లు రాకుంటే వారు నిర్మాణం చేసిన దానిని కబ్జా చేసుకుంటారా..గుత్తేదార్ నీకు చట్టం ఎందుకు అతడిని వెనుక ఏసుకుని వస్తున్నావు మరి చిన్న కాంట్రాక్టర్ లు ఎంతో మందికి బిల్లు లు రాలేదు వారి గూర్చి ఎందుకు ఆలోచిస్తలేవు. యావర్ రోడ్ పై అక్రమ నిర్మాణాలు అనుమతులకు బిన్నంగా ఉన్న నిర్మాణాలు తొలగించాలని కలెక్టర్ కు వినతి ఇచ్చిన. ప్రజాస్వామ్య వ్యవస్థలో నా వంతు బాధ్యత నిర్వర్తించాలి. సి మ్ కు వినతి పత్రం ఇస్తే వెంటనే కలెక్టర్ గారు 100 కోట్లు నిధులు కేటాయించాలని ఇవేదిక ఇచ్చారు. జగిత్యాల పట్టణం లో త్రాగు నీటి కోసం 2004 లో ఉమ్మడి రాష్ట్రం లో జగిత్యాల ప్రజలకు 25 కోట్ల తో త్రాగు నీటి సరఫరా విషయంలో ప్రభుత్వం నిధులు మంజూరు చూపించిన. కేసీఆర్ వంతెన నిర్మాణానికి 70 కోట్లు ఇచ్చారు. 5 సంవత్సరాల కాలంలో మున్సిపల్ నీ బ్రస్టు పట్టించాడు. ఉమ్మడి రాష్ట్ర లో జీమీఖ నీ జగిత్యాల లో పెట్టించిన. వ్యవసాయ క్షేత్ర కళాశాల, ఋఎ సెంటర్ ఇలా చాలా అభివృద్ధి కార్యక్రమము చేశాము. 200 రూపాయలకు నల్ల కనెక్షన్ పెట్టించిన రాష్ట్రం లో ఎక్కడ లేదు. మార్కెట్ ను గోదాం గా మారుస్తారా జిల్లా అధికారులు ఏం చేస్తున్నారు మున్సిపల్ కమిషనర్ ఎం చేస్తుంది. కాంగ్రెస్ జండా మోసిన వారికి టికెట్ రావాలి.. తినే కాడి కంచం ఎత్తుకెళ్లినట్లు మా కాంగ్రెస్ కార్యకర్తల శ్రమను దోచుకుంటున్నారు..నేను అడ్డుకుంటున్న అని చెబుతున్నావు నువ్వు మీది మీది పాలిష్ లు చేయకు. మున్సిపల్ లో జరుగుతూ అవినీతి మేము పట్టించినాము..

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



గుడిహత్నూర్,జనవరి 28, (విజన్ ఆంధ్ర) : 2026--27 విద్యా సంవత్సరానికి గుడిహత్నూర్ మోడల్ స్కూల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆరె శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, అలాగే 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 9వ తేదీన హాల్?టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7, 8, 9, 10 తరగతుల పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫీజు ఓసీ విద్యార్థులకు రూ.200 కాగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# వార్త సమాచారం వేగంగా అందించడంలో విజన్ ఆంధ్ర ముందుంటుంది

## -అనంతగిరి తహశీల్దార్ హిమబిందు



అనంతగిరి, జనవరి 28 (విజన్ ఆంధ్ర): వార్త సమాచారం వేగంగా అందించడంలో విజన్ ఆంధ్ర ముందుంటుందని అనంతగిరి తహశీల్దార్ హిమబిందు, అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో విజన్ ఆంధ్ర దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రభుత్వానికి ప్రజలకి వారధిలా ఉంటూ మంచి కథనాలు అందించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా పత్రికా రంగం చేసే సేవలను గుర్తు చేసారు. విజన్ ఆంధ్ర పత్రిక అవగాహనా కథనాలతో ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. అనంతరం విజన్ ఆంధ్ర యాజమాన్యానికి,స్థానిక మండల రిపోర్టర్, కోదాడ ఇంచార్జ్ గరిడేపల్లి రాము కు శుభాకాంక్షలు తెలిపారు.మీడియా రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకొని మెరుపు వేగంతో వార్తల అందిస్తూ విజన్ ఆంధ్ర దినదినాభివృద్ధి చెంది మరిన్ని సేవలందించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఇంచార్జ్ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్..

## ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం..

### రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి తలారి అవినాష్ కుమార్..



టేక్మాల్ జనవరి 28: విజన్ ఆంధ్ర: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసాని అని రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బోడ్మట్ పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో బోడ్మట్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధ్యత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బోడ్మట్ పల్లి గ్రామానికి చెందిన గంగమ్మల జైపాల్ భార్య ప్రమీల కు 34000/ రూపాయల చెక్కును రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బోడ్మట్ పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉప్పు శంకరప్పతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అనారోగ్యంతో ఆసుపత్రి చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ఎంతగానో భరోసానిస్తాయని ఆయన అన్నారు. నిరుపేదలు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రి చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారి కుటుంబానికి సీఎం సహాయ నిధి కింద వచ్చిన చెక్కు ఎంతగానో సహాయపడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు కు కృషి చేసిన బోడ్మట్ పల్లి గ్రామ సర్పంచు తలారి అవినాష్ కుమార్ కు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప తదితరులు ఉన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్‌లో మొదటి రోజు నాలుగు నామినేషన్లు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 28 : తెలంగాణ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా బుధవారం రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నలుగురు నామినేషన్ వేయడం జరిగిందని మున్సిపల్ ఎన్నికల అధికారి టి మల్లిఖార్జున్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటిరోజు నలుగురు అభ్యర్థులు వారి వివరాలు బైరి శ్రీనివాస్-,13వ వార్డు ఇండిపెండెంట్, గోనెల మధుకర్ 12వ వార్డు-బిఆర్ఎస్, దండి లక్ష్మి 14వ వార్డు- కాంగ్రెస్,ఉప్పుల రాంరెడ్డి- 13 వ వార్డ్ బిఎస్పి తరుపున నామినేషన్లు వేశారని తెలిపారు.నామినేషన్ వేసే అభ్యర్థులకు ఏలాంటి ఇంబందులున్న విచారణ కౌంటర్ మరియు నామినేషన్ తీసుకొనుటకు వార్డుల వారిగా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాట్లు చేశామన్నారు.

# అయ్యప్ప ఆలయంలో అన్నదానం



అనంతగిరి, జనవరి 28 (విజన్ ఆంధ్ర): తెలంగాణ శబరిమల హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రారంభించిన అన్నదాన కార్యక్రమం మూడవ రోజు కొనసాగింది.అన్నదాన దాతగా ఖానపురం గ్రామానికి చెందిన అయినాల శ్రీను కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు,అ.భా.అ.దీ.ప్ర సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ,జగిని ప్రసాద్,మాజీ వైస్ ఎంపీపీ మందలపు శేషు,మాజీ ఎంపీటీసీ గింజుపల్లి రమేష్,ఖానాపురం సర్పంచ్ లాజరు,వైస్ సర్పంచ్ జగన్ కొత్త బ్రహ్మయ్య,కోదాటి గురవయ్య,ముత్తినేని కోటేశ్వరరావు,యత్తపు యస్వంత్,చాకిరాల నరసింహారావు,ఐతబోయిన వెంకటేశ్వర్లు,కక్కిరేణి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోథ్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి బాలికల క్రీడా

## సాంస్కృతిక వేడుకలు ప్రారంభం

బోథ్, జనవరి 28, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్?లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల క్రీడా ప్రాంగణం బుధవారం ఉత్సాహంతో కళకళలాడింది. జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్--2026ను జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హాహాహాహాహావేడుకల ప్రారంభ సందర్భంగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. శాంతి, ఐక్యతకు ప్రతీకగా ఆకాశంలోకి హైడ్రోజన్ బెలూన్లను ఎగురవేయడంతో క్రీడాకారిణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. హాహాహాహాఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి విద్యార్థిని క్రీడా స్ఫూర్తితో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. హాహాహాహాహాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణం, లక్ష్య సాధనకు కష్టపడే తత్వం క్రీడల ద్వారానే అలవడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ఈ పోటీలను తమ ప్రతిభను చాటుకునే మంచి అవకాశంగా మలచుకోవాలని ఆకాంక్షించారు. సంక్షేమ పాఠశాలల విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, క్రీడల్లో గెలుపోటములకంటే భాగస్వామ్యమే ముఖ్యమని తెలిపారు. జిల్లా స్థాయి బాలికల ఈ క్రీడా, సాంస్కృతిక పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, క్రీడలు క్రమశిక్షణకు నిలువెత్తు ఉదాహరణలని అన్నారు. మైదానంలో చూపే పట్టుదల, ఆత్మవిశ్వాసం జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని ఇస్తుందని, బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను అధికారులు శాలువాలతో సన్మానించారు.

అలాగే క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. పరుగు పందెంలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలను అందించారు.

ప్రారంభోత్సవంలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారిణి నందిని, అదనపు కలెక్టర్లు శ్యామలదేవి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం



బోథ్ , జనవరి 28,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా జి. ప్రదీప్ కుమార్ గౌడ్ యం.వి. ఐ, ఎం. స్వేత ఏ.యం.వి. ఐ. వనజ, జయరాజ్ సీనియర్ లెక్చరర్స్, రమణ గౌడ్ సీనియర్ ఫాకల్టీ ఇన్ జీకె అండ్ కరెంట్ అఫైర్స్ . మరియు కాలేజీ లెక్చరర్స్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపరాదు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.రోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం, మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం చేసేవిగా ఉంటాయి. ప్రాథమిక చికిత్స గురించి తెలియజేయడం జరిగింది. రాహవీర్ పథకం గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్ (ఒక గంటలోపు)లి లో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రమాద బాధితులను సమీప ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, పోలీసులకు సమాచారం అందించిన వారికి ప్రభుత్వం తరపున రూ.25,000/- వరకు నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేయబడుతుందని, ఈ విషయంలో పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మేడారం మహా జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన బేల తహసీల్దార్



బేల, జనవరి 28, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మండల అధికారులతో కలిసి మేడారం మహాజతర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ..... ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన వేడుక, కోట్లాది మంది భక్తుల కొంగుబంగారం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర పోస్టర్లను ఈ రోజు మండల అధికారులతో కలిసి ఆవిష్కరించడం జరిగిందన్నారు. జనవరి 28 నుండి 31 వరకు ఈ మహా జాతర కొనసాగుతుందన్నారు. మేడారం దర్శనం కొరకు వెళ్లే భక్తులకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ఆ సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైన ఉండాలని కోరారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐ, మండల విద్యాధికారి, సర్పంచ్ లందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ...జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం



బోథ్ , జనవరి 28,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా జి. ప్రదీప్ కుమార్ గౌడ్ యం.వి. ఐ, ఎం. స్వేత ఏ.యం.వి. ఐ. వనజ, జయరాజ్ సీనియర్ లెక్చరర్స్, రమణ గౌడ్ సీనియర్ ఫాకల్టీ ఇన్ జీకె అండ్ కరెంట్ అఫైర్స్ . మరియు కాలేజీ లెక్చరర్స్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపరాదు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.రోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం, మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం చేసేవిగా ఉంటాయి. ప్రాథమిక చికిత్స గురించి తెలియజేయడం జరిగింది . రాహవీర్ పథకం గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్ (ఒక గంటలోపు)లి లో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రమాద బాధితులను సమీప ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, పోలీసులకు సమాచారం అందించిన వారికి ప్రభుత్వం తరపున రూ.25,000/- వరకు నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేయబడుతుందని, ఈ విషయంలో పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు..



బేల, జనవరి 28, (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎంపీడీవో ఆంజనేయులు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు క్రీడాలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రోత్సహించడం, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రఘునాథ్ రావ్, ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంఈఓ మహాలక్ష్మి, బేల సర్పంచ్ భాగ్యలక్ష్మి దేవన్న, ఉప సర్పంచ్ బెతం ప్రకాష్, బేల గ్రామ పంచాయితీ కార్యదర్శి వేణు గోపాల్, వివిధ గ్రామాల సర్పంచ్లు , నాయకులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి వినూత్న ఆలోచనకు ప్రశంసలు

## సొంత నగదుతో హెల్మెట్ ల పంపిణీ

## వాహనదారులకు అవగాహన

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28, (విజన్ ఆంధ్ర) ఓ యువకుడికి వచ్చిన ఆలోచన హ్యాట్సాఫ్ అనిపించేలా చేసింది. ఆ యువకుడి ఆలోచన సమాజం కోసం వాహనదారుల ప్రాణాలు భద్రంగా ఉండేందుకు దోహదంచేసేలా ఉంది.ఆదిలాబాద్ పట్టణంలోని సంజయ్ నగర్ కాలనీకి చెందిన గణపతివార్ ప్రశాంత్ రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం నుండి స్ఫూర్తిని పొందాడు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటిస్తేనే రోడ్డుపై జాగ్రత్తగా వాహనాలు నడిపితేనే ప్రాణాలు పదిలం అంటూ ఊరు, పల్లె, పట్టణం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే యువకుడు ప్రశాంత్ రాజ్ కు ఒక ఆలోచన తట్టింది. జరుగుతున్న రోడ్డు ప్రమాదలలో చనిపోయిన వారిలో ఎక్కువ మంది హెల్మెట్ లేకపోవడంతోనే చనిపోయారని గ్రహించాడు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న యువకుడు ప్రశాంత్ రాజ్ వాహనదారులకు హెల్మెట్ పైన అవగాహన కల్పించి వాహనదారులకు హెల్మెట్ పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టాలని అనుకున్నాడు. అనుకున్నట్లు గానే తన సొంత డబ్బులతో కొన్ని ఐఎస్ఐ గుర్తింపు పొందిన క్వాలిటీ హెల్మెట్ లు కొనుగోలు చేసి వాహనదారులకు అవగాహన కల్పించి వారు ఎంత ఇస్తే అంతా తీసుకొని హెల్మెట్ ధరించే విధంగా తనదైన శైలిలో అవగాహన కల్పించారు. బుధవారం పట్టణంలోని బృందావన్ కాలనీ దగ్గరలో రహదారిపై తన స్నేహితులతో కలిసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. ఈ సందర్భంగా అటుగా వస్తున్న వాహనదారులను ఆపి పోలీసులు చేపడుతున్న అరైవ్ అలైవ్ గురించి వివరిస్తూ హెల్మెట్ ధరించకుంటే ఎం అవుతుందో హెల్మెట్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. హెల్మెట్ ఉన్నవారికి హెల్మెట్ పెట్టుకొని ప్రయాణించాలని సూచించారు. దింట్లో భాగంగానే కొందరు ప్రయాణికులు స్పందిస్తూ హెల్మెట్ లను కొనుగోలు చేశారు. యువకుడు కొనుగోలు చేసిన ధరకంటే అతి తక్కువకే హెల్మెట్ లను ఇచ్చారు. తన ఆలోచనకు పలువురు ప్రశంసిస్తూ అభినందించారు. హెల్మెట్ లు ఉచితంగా పంపిణీ చేస్తే దాని విలువ తెలియదని అందుకే ఎంతోకొంత తీసుకొని వాహనదారులకు హెల్మెట్ లను ఇచ్చినట్లు ప్రశాంత్ తెలిపారు. దీనికి సహకరించిన తోటి స్నేహితులు రజినీకాంత్, దేవిదాస్, భజరంగ్, అశోక్, శ్రీకాంత్ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే భవిష్యత్ లో సమాజం కోసం, ప్రజల కోసం మరిన్ని కార్యక్రమలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# ఆందోల్ -జోగిపేటలో మున్సిపల్ ఎన్నికల సందడి



## -మొదటి రోజు 18 నామినేషన్ లు దాఖలు
## -నామినేషన్లకు కేవలం మూడు రోజుల గడువు మాత్రమే
## -అభ్యర్థుల ఖరారుపైన తర్జన-బర్జన పడుతున్న రాజకీయ పార్టీలు

అందోల్/సంగారెడ్డి జనవరి 28(విజన్ ఆంధ్ర):అందోల్–జోగిపేట మున్సిపాలిటీలో ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ను మంగళవారం ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నికలకు ఆయా రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ బుధవారం మొదలయింది.నామినేషన్లకు కేవలం మూడు రోజుల గడువు (ఈ నెల 30వ తేదీ వరకు) ఉండడంతో కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా ఆయ వార్డులోని ఆశావాహులు ఇప్పటికే ఎవరికి వారు ప్రచారాన్ని మొదలు పెట్టారు. అధికార కాంగ్రెస్ పార్టీ తరపున ఒక్క వార్డులో ముగ్గురికి పైగా ఆశావాహులు పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఎవరికి వారు తనకే టిక్కెట్ అంటూ ప్రచారాల్ని కూడా చేసుకున్నారు. అయితే వీరిలో బలమైన నాయకుడిని ఎంపిక చేసి మిగతా వారిని ఒప్పించే పనిలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు బిజీ అయ్యారు. వార్డుల వారిగా ఆశావాహులను పిలిపించి ఒకరికి టికెట్ కేటాయించి మిగతా వారిని బుజ్జగిస్తున్నారు. మూడు, నాలుగు వార్డులు మినహా మిగతా వార్డుల్లో దాదాపుగా అభ్యర్థులు ఖరారు అయినట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీలోను 13 మంది అభ్యర్థులను ఖరారు చేశారు, మిగతావి రేపు చేసేందుకు ఆ పార్టీ నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో అభ్యర్థుల జాబితాను విడుదల చేసి మిగతా ఆశావాహులను నచ్చజెబుతున్నారు. బీజేపీ పార్టీ ఈ సారి ఎన్నికల్లో 20 వార్డుల్లో అభ్యర్థులను పోటీలో ఉంచాలన్న లక్ష్యంతో ఉండగా, ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువయ్యారనే చెప్పవచ్చు. మొదటి రోజు 18 నామినేషన్ లు దాఖలైనట్లు కమిషనర్ రవీందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున 07, బీజేపీ తరపున 07, బీఆర్ఎస్ పార్టీ తరపున 04 నామినేషన్ లు వేసినట్లు ఆయన తెలిపారు. గురువారం నాడు ఏకాదశి కావడంతో ఎక్కువ సంఖ్యలో నామినేషన్ లు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, ఎమ్.సి.సి, ఎమ్.సి.ఎమ్.సి ఏర్పాటు...



జగిత్యాల జిల్లా ప్రతినిధి. జనవరి28 (విజన్ ఆంధ్ర) జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్,ఎమ్.సి.సి, ఎమ్.సి.ఎమ్.సి లను ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమాచారం, సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని ,

24ఐ7 సేవల కొరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, జిల్లా నోడల్ ఆఫీసర్లు కె. రాజ్ కుమార్, పి. నరేష్, వి. భాస్కర్, కలెక్టరేట్ ఏవో హకిమ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారక్కల దర్శనం చేసుకున్న---- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



?ఆసిఫాబాద్ : జనవరి 28, (విజన్ ఆంధ్ర ) ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి బుధవారం బూరుగుడ గ్రామంలోని సమ్మక్క-సారక్క అమ్మవార్లను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

? ఇంటి నుండి డప్పు చప్పుళ్లతో, మంగళవాయిద్యాల మధ్య కోలాహలంగా ఆలయానికి చేరుకున్నారు.అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

?ఎమ్మెల్యే కుమార్తె అమ్మవార్లకు తన నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి భక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకురాలు మర్సకోల సరస్వతి, గుండి రవీందర్,ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి,మాజీ సర్పంచ్ బలరాం, పొన్నాల నారాయణ,ప్రేమ్, సురేష్,సుప్రజ, సంగీత,ఉమ,లలిత తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండానే ఎగురుతుంది



## ... మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్ ఘన్ పూర్, జనవరి 28 (విజన్ ఆంధ్ర): స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండానే ఎగురుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కడియం శ్రీహరి నాకు టికెట్ రాదు అంటున్నావు కదా, దమ్ముంటే నువ్వు రాజీనామా చెయ్ బీ ఆర్ ఎస్ పార్టీ బీ ఫామ్ తీసుకొని వచ్చి నీ మోహన కొడుతా అన్నారు. తాను పార్టీపై అసంతృప్తితో ఉన్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నది కడియం శ్రీహరి అని ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. కడియం శ్రీహరిని ఉద్దేశించి మాట్లాడుతూ, “నీకు సిగ్గు శరం ఉంటే బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి. నాకు బీఫామ్ రాదు అంటూ ప్రచారం చేస్తున్నావు కదా... నీవు రాజీనామా చేసిన మరుక్షణమే బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ తీసుకువచ్చి నీ ముఖాన కొడతా” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనను రాజకీయంగా సమాధి చేయాలనే ఆదేశాలు కేసీఆర్ నుంచి ఉన్నాయంటూ వస్తున్న ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడి రాజ్యాంగానికి తూట్లు పొడిచింది నీవు కాదా అని కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. ఆరూరి రమేష్ తన వ్యక్తిగత కారణాలతో పాటు అనుచరుల కోరిక మేరకు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రమేష్?ను తన తమ్ముడిగా భావిస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని డాక్టర్ రాజయ్య వెల్లడించారు. సమావేశంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత నాది



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కేజేఆర్ గార్డెన్స్ లోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ కి చెందిన బిఆర్ఎస్,బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేసిన హుస్నాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనితారెడ్డి,ఇతర ముఖ్య నేతలు చేరారు.మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు.మంత్రుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కోహెడ మండలం నారాయణపూర్ గ్రామ సర్పంచ్ హరిపుష్పలత అశోక్, బత్తులవాని గ్రామ సర్పంచ్ బత్తుల రాములు , పరివేద గ్రామం నుండి ఉప సర్పంచ్ పొన్నం బాలయ్య కోహెడ మండల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఖాతా వినయ్ ,బీఎస్పీ కోహెడ మండల అధ్యక్షులు ఖాతా శ్రీకాంత్ , ఇతర ముఖ్య నాయకులు అందే శ్రీనివాస్ ,అందే రాజేష్ , పొన్న రాజయ్య, సాయిని బాలమల్లు , సాధనవేణి బాలయ్య ఇతర బిఆర్ఎస్ ,బీజేపీ కి చెందిన వందలాది మంది కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్ , సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ ,ఎలకతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ పొన్నం ప్రభాకర్ ద్వారానే పూర్తి అవుతుందని,గత 2 సంవత్సరాలుగా ఎక్కడ కేబినెట్ సమావేశం జరిగిన ఏ సమావేశం జరిగిన గౌరవెల్లి ప్రాజెక్ట్ గురించి మాట్లాడతారన్నారు. మేడారంలో జరిగిన సమ్మక్క సారలమ్మ అమ్మవారి సన్నిధిలో జరిగిన కేబినెట్ లో కూడా వీం గురించే మాట్లాడేవారని,ముఖ్యమంత్రి ముందు గౌరవెల్లి ప్రాజెక్ట్ భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారన్నారు.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి దెబ్బలు తిన్న వ్యక్తి పొన్నం ప్రభాకరని ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయి.. అయిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామన్నారు. అప్పులు ,వడ్డీలు కట్టుకుంటూ పోయిన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబడడానికి మేమంతా తెలంగాణ రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల సాకారం కోసం పని చేస్తున్నాం. హుస్నాబాద్ కి పట్టుదల గల మొండి మనిషిని ఎన్నుకోనున్నారని, మీ సమస్యల పట్ల జిల్లా ఇంచార్జి మంత్రిగా మీకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్ననన్నారు.మున్సిపల్ లో ఉన్న 20 కి 20 వార్డు లు గెలిపించుకోవాలని, హుస్నాబాద్ లో కాంగ్రెన్ జెండా ఎగురవేయలిం.మీరు అనుకున్న పనులు పూర్తి చేసే బాధ్యత నాదన్నారు.

# ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ అవగాహన సదస్సు



బాన్సువాడ జనవరి 28 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాలలో బుధవారం ఆర్టిఫిషియల్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( అటానమస్), బాన్సువాడ కళాశాలలో ' ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్– మెషిన్ లర్నింగ్, డీప్ లెర్నింగ్ సైబర్ సెక్యూరిటీ' అనే అంశంపై మ్యాజిక్ బస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కళాశాల ఐ క్యూ ఏ సి ప్లేస్మెంట్ సెల్ సమన్వయం తో రెండవ బ్యాచ్ యొక్క రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. ఈరోజు ముగింపు సమావేశం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇందూరు. గంగాధర్ మాట్లాడుతూ. నేటి రేపటి ప్రపంచానికి అత్యంత ఆవశ్యకమైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ గురించి విదార్థులు అవగాహన తో ఉండడం ఎంతో ముఖ్యం అని తెలిపారు. కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ వేణు గోపాల్, ప్రతినిధులు నతీష్, అనురాధ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ గులాం ముస్తఫా, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ బున్ని వినయ్ కుమార్, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ చిరంజీవి, అధ్యాపకులు విఠల్, టి ఎస్ కే సి విభాగం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బరాబర్ ప్రేమిస్తా సినిమాను ఆదరించండి సినిమా డైరెక్టర్ సంపత్ రుద్ర



నిజామాబాద్ జనవరి28:( విజన్ ఆంధ్ర) బరాబర్ ప్రేమిస్తా సినిమాను ఆదరించండి అని సినిమా డైరెక్టర్ సంపత్ రుద్ర అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో బరాబర్ ప్రేమిస్తా సినిమా టీం డైరెక్టర్ సంపత్ రుద్ర, హీరో చంద్రహాస్, హీరోయిన్ మేఘన ముఖర్జీ, ఇంద్రకరణ్ లు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇదివరకు వచ్చిన ప్రేమ కథలకు భిన్నంగా అన్ని ఎమోషన్లతో కూడిన అందమైన ప్రేమ కథ చిత్రాన్ని నిర్మించి త్వరలో తమ చిత్రం విడుదలై ప్రేక్షకుల ముందుకు రానుందని కావున తమ చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ చిత్రం పూర్తిగా దాదాపు తెలంగాణలోని ముఖ్యమైన జిల్లాలలో ఆయన వివరించారు. ఇదే బ్యానర్ పైన తమ తదుపరి చిత్రం కూడా ఉంటుందని ఆ చిత్రం దాదాపు 40 శాతం వరకు నిజామాబాద్ జిల్లాలో ని అందమైన లోకేషన్లను ఎంపిక చేసుకుని రాబోయే తమ చిత్రానికి రూపకల్పన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. బరాబర్ ప్రేమిస్తా చిత్రంలో యువతకు మంచి మెసేజ్ ఇచ్చే విధంగా సినిమాను నిర్మించామన్నారు. సినిమాను తెలంగాణలో తీయడం జరిగిందన్నారు. తాను నెక్స్ట్ నిర్మించే సినిమాను నిజామాబాద్ లో చేసే ప్రయత్నం చేస్తామన్నారు. సి సి క్రియేషన్స్ లో నిర్మించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని కోరారు.

# గ్రామాభివృద్ధికి సహకరించాలి



### జిల్లా కలెక్టర్ ,అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన

### సర్పంచ్ గొల్ల మంజుల, ఉపసర్పంచ్ గోవిందమ్మ

అలంపూర్ జనవరి 28(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఈడిగోనిపల్లి గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ గొల్ల మంజుల, ఉపసర్పంచ్ గోవిందమ్మ పేర్కొన్నారు. బుధవారం గద్వాల కలెక్టర్ బియం సంతోష్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తదితర మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అలాగే గ్రామం మీదుగా గట్టు మండలం చిన్నోనిపల్లి (ఆర్ అండ్ ఆర్ సెంటర్) గ్రామానికి వెళుతున్న ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, ఆ రోడ్డుకు మరమ్మత్తు చేయించాలని వినతిపత్రం అందజేసి కోరారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు బడే సాబ్ యాదవ్, గ్రామస్తులు ఉన్నారు.

# చైనా మాంజా ప్రమాదాల నివారణకు జీడిమెట్ల పోలీసుల అవగాహన కార్యక్రమం



### -పాఠశాల విద్యార్థులతో కలిసి నైలాన్ మంజా తొలగింపు చర్యలు

### - సైబరాబాద్ సీపీ ఆదేశాలతో ప్రత్యేక కార్యక్రమంల

జీడిమెట్ల, జనవరి 28 (విజన్ ఆంధ్ర): చైనా మాంజా (నైలాన్ మంజా) వల్ల జరుగుతున్న ప్రమాదాలను పూర్తిగా నివారించాలనే ఉద్దేశంతో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కూకట్పల్లిలో చైనా మాంజా కారణంగా చిన్నారి మృతి చెందిన విషాద ఘటన నేపథ్యంలో, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రమేష్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని అమలు చేశారు. ముఖ్యంగా గాలిలో ఎగిరిన గాలిపటాలు తెగిపోయి విద్యుత్ స్తంభాలు, చెట్లు, భవనాలపై వేలాడుతూ ప్రమాదకరంగా మారుతున్న మాంజా వైర్లను పూర్తిగా తొలగించే ప్రక్రియలో విద్యార్థులను భాగస్వాములుగా చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్?లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాలు, దాని వల్ల మనుషులకు, జంతువులకు జరిగే నష్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. అలాగే ఎక్కడైనా వేలాడుతున్న మంజాను గమనించిన వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, "చైనా మాంజా ప్రాణాంతకంగా మారుతోంది అన్నారు. చిన్నారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారు అని తెలిపారు. అందుకే ముందస్తుగా అవగాహనతో పాటు, వేలాడుతున్న మంజాను తొలగించే చర్యలను చేపడుతున్నాం అని పేర్కొన్నారు. ప్రజల సహకారం ఉంటేనే ప్రమాదాలను పూర్తిగా అరికట్టగలం" అని అన్నారు. పోలీసుల ఈ చర్యపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. చైనా మాంజాపై నియంత్రణ లేకపోతే జరిగే ప్రమాదాలను గుర్తించి, సమాజమంతా బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పోలీసులు పిలుపునిచ్చారు.

# ఖేడ్ లో వైభవంగా శివ స్వాముల శోభాయాత్ర



నారాయణఖేడ్ జనవరి 28 (విజన్ ఆంధ్ర): నారాయణఖేడ్ పట్టణంలో గురు స్వాములు, శివ స్వాముల బుధవారం శోభాయాత్ర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఖేడ్ పట్టణంలోని మంగళ పేట్ భవాని ఆలయం నుండి రాజీవ్ గాంధీ చౌక్, బసవేశ్వర చౌక్, శివాజీ చౌక్ మీదుగా చారిత్రాత్మకమైన కాశీనాథ ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా గురుస్వాములు,శివ స్వాములు మాట్లాడుతూ ధర్మ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించినట్టుగానే శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించామన్నారు. హిందూ హైందవ సనాతన ధర్మాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు ముందుండాలన్నారు. అనంతరం కాశీనాథ్ ఆలయంలో కాశీ విశ్వేశ్వరునికి జలాభిషేకం నిర్వహించి స్వామీజీల ప్రవచనాలు విన్నారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ గురురాజు శర్మ,వెంకటేష్ పంతులు నారాయణఖేడ్ నియోజకవర్గ వివిధ మండలాల గురు స్వాములు,శివ స్వాములు,కన్నె స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుబ్బపేట సమ్మక్క సారలమ్మ జాతరను పరిశీలించిన సబ్ కలెక్టర్.. మయాంక్ సింగ్



మల్హర్, జనవరి 28 విజన్ ఆంధ్ర : మండలంలోని దుబ్బపేట శివారులో ఉన్న దుబ్బజాతర శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలను బుధవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సందర్శించి జాతర ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉ ండేందుకు ఏర్పాటు చేసిన త్రాగు నీరు, విద్యుత్, రోడ్డు తదితర సౌకర్యాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తహసీల్దార్ కె రవి కుమార్, ఎంపీడీవో క్రాంతికుమార్, సూపరిండెంట్ శ్రీరామ్మూర్తి, చిన్నతూండ్ల ఉప సర్పంచ్ పులి రామన్న, దుబ్బపేట పంచాయతీ కార్యదర్శి పెంచాల సతీష్, జాతర నిర్వాహకులు, పలువురు దుబ్బపేట, చిన్నతూండ్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

### కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్నగారి మాధవి లత

### గత ఎన్నికల్లో 28 వార్డులో స్వల్ప తేడాతో ఓటమి

### కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ ఆర్ సి జనవరి 28 (విజన్ ఆంధ్ర) : వేములవాడ మున్సిపల్ 28 వార్డుకు చెందిన గోపన్నగారి మాధవి లత బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు. గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు..వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఎం.ఎన్. రెడ్డి నగర్ ఫేస్-2 కాలనీవాసుల స్థలాల క్రమబద్ధీకరణకు భరోసా

**కాలనీ సమస్యలపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సానుకూల స్పందన**

**రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చేస్తా -- కాలనీవాసులకు హామీ**

**షటిల్ కోర్టు ప్రాంగణం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే**



కుత్బుల్లాపూర్, జనవరి 28:(విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఎం.ఎన్. రెడ్డి నగర్ ఫేస్--2 కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల శాశ్వత క్రమబద్ధీకరణ సమస్యపై స్థానిక మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఎం.ఎన్. రెడ్డి నగర్ ఫేస్--2 కాలనీవాసులు తమ కాలనీలోని ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ సమస్యను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో మాట్లాడుతూ ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన భరోసా కల్పించారు. ఈ సందర్భంగా తమ సమస్యపై స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాలనీవాసులు నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్ కోర్టు ప్రాంగణాన్ని కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రెటరీ శంకర్ , సభ్యులు శ్రీకాంత్, హరిబాబు, రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్‌లో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయ బ్రహ్మోత్సవాలు

**ఏకాదశ వార్షికోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి -**
**- ప్రత్యేక పూజల్లో ముఖ్య అతిథిగా హాజరు**

కుత్బుల్లాపూర్, జనవరి ( విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణేష్ నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయంలో నిర్వహించిన ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనానంతరం ఆయన మాట్లాడుతూ, దేవుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, స్వామివారి దీవెనలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్.ఆర్. నాయక్ నగర్‌లో ఘనంగా పెద్దమ్మ (పోచమ్మ) తల్లి 21వ వార్షిక మహోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్, జనవరి28: (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఎస్.ఆర్. నాయక్ నగర్ (ఐడీఏ జీడిమెట్ల)లో గల శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ (పోచమ్మ) తల్లి దేవస్థానంలో 21వ వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, పెద్దమ్మ (పోచమ్మ) తల్లి ఆశీస్సులు, దీవెనలు, కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగారావు , ప్రసాద్ , గోపాల్ రెడ్డి , మాల్యాద్రి , ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

## జిల్లా ఎన్నికల అధికారితో ఎలక్షన్ అబ్జర్వర్ భేటీ

నిజామాబాద్, జనవరి 28 : (విజన్ ఆంధ్ర )మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గా నియమితులైన తెలంగాణ టెక్నాలజికల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డి బుధవారం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠితో భేటీ అయ్యారు. జనరల్ అబ్జర్వర్‌కు పూలమొక్క అందించి స్వాగతం పలికిన కలెక్టర్, జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు.చేసిన ఏర్పాట్ల గురించి తెలియజేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. కాగా, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జనరల్ అబ్జర్వర్ కు ఫిర్యాదులు, సూచనలు చేయదలచిన వారు సెల్ నెంబర్: 95533 95000 కు ఫోన్ చేయవచ్చని, మెయిల్ ఐ.డీ: ఎఅస్త్రఃఆతీవవ్షిశీతీ-్స్త్రంవ్‌వశ్రీఖఅస్త్రుఖఉ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా తెలుపవచ్చని ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సూచించారు. ఈ భేటీలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నోడల్ ఆఫీసర్ ఫర్ మైక్రో అబ్జర్వర్ సునీల్ ఉన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వ కుట్ర

### సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య

తుంగతుర్తి జనవరి 28( విజన్ ఆంధ్ర): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య విమర్శించారు. కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు గురువారం తుంగతుర్తి నియోజకవర్గంలోని వెలుగుపల్లి గ్రామ పంచాయతీతో పాటు సింగారం తండా గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల ప్రదేశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి, పథకం పేరును మార్చడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఎలా బలహీనపరచాలని చూస్తుందో వివరించారు. గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం వెంకన్న, వెలుగుపల్లి సర్పంచ్ సోలిపురం అశ్వినీ కన్నారెడ్డి, మాజీ మండల పరిషత్ సభ్యుడు సోమ్లా నాయక్, సింగారం తండా సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యమాల సమన్వయకర్త రామడుగు నవీన్ చారి, నాయకులు దయ్యాల వెంకటనారాయణతో పాటు గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

### పెద్దగుట్ట పుణ్యక్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తా మంత్రి అజారుద్దీన్ హామీ........

బాన్సువాడ జనవరి 28 (విజన్ ఆంధ్ర). మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ ని మర్యాద పూర్వకంగా గురువారం కలిసిన ఎమ్మెల్యే. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అజహరుద్దీన్ ని మర్యాద పూర్వకం గా కలిసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం బడాపహాడ్ ( పెద్దగుట్ట ) పుణ్య క్షేత్రం అభివృద్ధి కొరకు, మైనారిటీ ప్రజల సంక్షేమం గురించి మంత్రి అజారుద్దీన్ తో చర్చించారు. వెంటనే మంత్రి సానుకూలం గా స్పందించి మున్సిపల్ ఎన్నికల అనంతరం మరోసారి సమావేశం ఏర్పాటు చేసుకొని బడాపహాడ్ ( పెద్దగుట్ట ) పుణ్య క్షేత్రం అభివృద్ధి కొరకు, మైనారిటీ ప్రజల సంక్షేమం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# బాన్సువాడ లో ఆర్టీఏ అధికారులు రోడ్డు భద్రత మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు.

**- రోడ్డు భద్రత మాసోత్సవాలు లో విద్యార్థుల ర్యాలీ లో పాల్గొన్నారు.......**

**- ప్రజలకు అవగాహన కలిగే విధంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించిన ఆర్టీఏ ఇన్స్పెక్టర్లు........**

బాన్సువాడ జనవరి 28 (విజన్ ఆంధ్ర). రోడ్డు భద్రత మాసోత్సవాలు లో బుధవారం బాన్సువాడ పట్టణం లో విద్యార్థుల తో ప్రజల కు అవగాహన కలిగే విధంగా ర్యాలీ నిర్వహించిన ఆర్టీఏ అధికారులు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026 ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యం లో బాన్సువాడ తాడుకోలు రోడ్డు నుండి బస్ డిపో వరకు, బస్సు డిపో నుండి తాడుకోల్ రోడ్డు వరకు వాసవి విద్యాలయం విద్యార్థులు 120 మంది, కాకతీయ విద్యాలయం 80 మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొని రోడ్డు భద్రత ర్యాలీ లో నినాదాలు చేస్తూ కొనసాగింది. ఈ కార్యక్రమం లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ఉదయ్ కుమార్, మధుకర్, మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి రహదారి భద్రత కు ప్రచారకర్తగా మారాలని సూచించారు. విద్యార్థులు కుటుంబ సభ్యులకు ప్రాథమిక రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితుల కు సహాయం చేసే గుడ్ సమారిటన్?ల కు ప్రభుత్వం అందిస్తున్న చట్ట పరమైన రక్షణలు ప్రోత్సాహ కాలను విద్యార్థుల కు వివరించారు. అనంతరం సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఇర్షద్ అలీ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితం గా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, కానిస్టేబుల్ అనిల్, శ్రీనివాస్ గౌడ్, గౌస్ , సిబ్బంది రుక్కు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులకు చిన్న వయసు లోనే రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆర్టీఏ అధికారులు స్పష్టం చేశారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యనీ ఆస్పత్రిలో పరామర్శించిన పోచారం

బాన్సువాడ జనవరి 28 (విజన్ ఆంధ్ర). నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య? ని, వారి కుటుంబ స?భ్యుల?ను బుధవారం నిమ్స్ ఆసుపత్రి లో ప?రామ?ర్శించిన పోచారం. హైద?రాబాద్ నిమ్స్? ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్?? సౌమ్య ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సౌమ్య సంపూర్ణంగా కోలుకుటుందని తిరిగి త్వరగా విధుల్లో చేరాలని ఆశిస్తున్నానాని తెలిపారు. ఈ కార్యక్రమం లో నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన



గంభీరావుపేట జనవరి 28 విజన్ ఆంధ్ర): గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామంలో పలు పాఠశాలలవిద్యార్థులకు మోటార్ వాహన నిబంధనలు మరియు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై అనిల్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం వాహనదారులకే కాకుండా, రోడ్డును ఉపయోగించే ప్రతి పౌరుడికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించవచ్చని లక్ష్మణ్ వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ముఖ్యంగా అప్రాప్త వయస్సులో (మైనర్లు) వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాంతకం కావడమే కాకుండా తల్లిదండ్రులను కూడా ఇబ్బందులకు గురిచేస్తుందని హెచ్చరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు రవాణా శాఖ సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో భేటీ -- ఆహ్వానాలు, వినతులపై సానుకూల స్పందన**

కుత్బుల్లాపూర్, జనవరి 28 (విజన్ ఆంధ్ర): బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని మరోసారి నిరూపించారు. బుధవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి వివిధ ఆహ్వానాలు, ప్రజా సమస్యలకు సంబంధించిన వినతులు అందజేశారు. వారిని ఆప్యాయంగా స్వాగతించిన ఎమ్మెల్యే ప్రతి అంశాన్ని శ్రద్ధగా విని, సంబంధిత సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పట్ల తమ ప్రభుత్వం పార్టీ ఎప్పుడూ సానుకూల దృక్పథంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి అవసరాలను తెలుసుకొని వెంటనే స్పందించే నాయకుడిగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ నియోజకవర్గంలో విశేష ఆదరణ పొందుతున్నారని ఈ సందర్భంగా కార్యకర్తలు పేర్కొన్నారు.

## ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవానికి ఘనంగా ప్రముఖుల హాజరు

**ముఖ్య అతిథులుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సినీ నటుడు అమర్ దీప్, యూట్యూబర్ టేస్టీ తేజ**

కుత్బుల్లాపూర్, జనవరి 28: (విజన్ ఆంధ్ర):కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని శ్రీ ఎస్?పిఆర్ గ్లోబల్ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, విద్య అనేది సమాజ భవిష్యత్తును నిర్మించే ప్రధాన ఆయుధమని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేట్ విద్యా సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమతి శతకం మూవీ హీరో అమర్ దీప్ , ప్రముఖ యూట్యూబర్ టేస్టీ తేజ కూడా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ, ద్వితీయ వార్షికోత్సవానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు, ప్రత్యేక ఆహ్వానితులు, తమ ప్రియతమ తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరించాయి.

## కోతుల బెడద నుంచి గ్రామానికి విముక్తి కల్పించిన సర్పంచ్



ముత్తారం,జనవరి 28(విజన్ ఆంధ్ర): ముత్తారం గ్రామంలో కోతుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించిన గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు కోతుల బెడద నుంచి గ్రామానికి విముక్తి కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ప్రత్యేకంగా ఇనుప బోనుల ద్వారా కోతులను పట్టే నిపుణులను పిలిపించి గ్రామంలో కోతుల పట్టివేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాటి రవీందర్ రావు మాట్లాడుతూ,ఇప్పటివరకు సుమారు 300 కోతులను పట్టినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులోనూ కోతుల సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామస్తులు సర్పంచ్ చేపట్టిన ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, కోతుల బెడద నుంచి విముక్తి కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమృతాలయ ఏకాదశ బ్రహ్మోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

**గణేష్ నగర్, చింతల్‌లోని అమృతాలయ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



కుత్బుల్లాపూర్, జనవరి 28: (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గణేష్ నగర్, చింతల్ ప్రాంతంలో వెలసిన అమృతాలయ శ్రీ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తుల సందడి మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని వారు ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించగా, ప్రత్యేక పూజలు, హోమాలు, ఆరాధనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ వాతావరణం భక్తిమయ నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, రాధాకృష్ణ, జలీల్ ఖాన్, పరశురాంతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాటు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని పలువురు భక్తులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## వాసాల ఆనందంకు ఘన నివాళి అర్పించిన చల్మెడ

వేములవాడ ఆర్ సి జనవరి 28 (విజన్ ఆంధ్ర) : వేములవాడ పట్టణానికి చెందిన వాసాల శ్రీనివాస్ తండ్రి వాసాల ఆనందం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా. బుధవారం వారి కుమారులు వాసల రాజు, శ్రీనివాస్, మధులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై వాసాల ఆనందం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట వార్డు సంబంధిత నాయకులు, తదితరులు ఉన్నారు.

# పెద్దమ్మ తల్లి కృపతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలి

**ఎస్.ఆర్. నాయక్ నగర్‌లో ఘనంగా శ్రీ పెద్దమ్మ--పోచమ్మ తల్లి 21వ వార్షికోత్సవం -- ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్ హాజరు**

కుత్బుల్లాపూర్, జనవరి 28: (విజన్ ఆంధ్రా): 130 -- సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్. నాయక్ నగర్‌లో గల శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ--పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన 21వ వార్షికోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ, పెద్దమ్మ తల్లి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. ఇలాంటి ఆలయ ఉత్సవాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా ప్రజల్లో ఐక్యతను బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొబ్బ రంగారావు, ఏవి. శేషాచారి, గోపాల్ రెడ్డి, బొబ్బ ప్రసాద్, కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి, పూర్ణ చంద్రగుప్త, శ్రీనివాస చారి, టిటిక శ్రీనివాస్, ప్రభాకర్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

బోధన్, జనవరి 28(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీలో చేరికలు భారీగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఫ్లోర్ లీడర్ రామరాజు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు రుద్ర ఉమ, సత్యనారాయణ, 37వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు రవి, దేవా, శంకర్, ప్రవీణ్, నవీన్, దేవ సాయిలు, శైలెందర్ లు బుధవారం కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. వీరికి నగేష్ రెడ్డి చేతుల మీదుగా కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాషా, సీనియర్ నాయకులు దాము, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ జాగృతిలోకి ప్రగతి నగర్–దుండిగల్ నాయకుల చేరిక

**పడాల మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో జాగృతిలో చేరిన పలువురు నాయకులు - కల్వకుంట్ల కవిత సమక్షంలో ఘన స్వాగతం**

కుత్బుల్లాపూర్, జనవరి28: (విజన్ ఆంధ్ర): తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్, దుండిగల్ ప్రాంతాలకు చెందిన పలువురు స్థానిక నాయకులు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ కార్యక్రమం జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాగృతిలో చేరిన నాయకులను కల్వకుంట్ల కవిత పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ ఆత్మగౌరవం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం లక్ష్యంగా తెలంగాణ జాగృతి నిరంతరం పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాగృతి పాత్ర మరింత బలపడుతుందని తెలిపారు. అనంతరం పడాల మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రగతి నగర్--దుండిగల్ ప్రాంతాల్లో తెలంగాణ జాగృతికి రోజురోజుకీ ప్రజాదరణ పెరుగుతోందని, జాగృతి సిద్ధాంతాలను నమ్మి పలువురు నాయకులు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. కొత్తగా చేరిన నాయకులు ప్రాంతాభివృద్ధి, ప్రజా సమస్యలపై పోరాటంలో క్రియాశీలకంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి.

**బాన్సువాడ మున్సిపాలిటీలో 19 వార్డుల్లో 24,188 మంది ఓటర్లు ఉన్నారు........**

**మున్సిపాలిటీ లో పురుషుల కన్నా మహిళ ఓటర్లు అధికంగా ఉండడం విశేషం.......**



బాన్సువాడ జనవరి 28 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భం గా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితం గా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీ గా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల అధికారులు పూర్తి జాగ్రత్త తో వ్యవహరించాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ లో భాగంగా బాన్సువాడ మండలం లో ని నామినేషన్ల స్వీకరణ కేంద్రా ల ను సందర్శించారు. ఈ సందర్భం గా మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర అన్ని ప్రక్రియలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణం గా సక్రమం గా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రోజు వారీ గా వెంటనే టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. అభ్యర్థులు అన్ని వివరాల తో నామినేషన్ పత్రాలను సక్రమం గా దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుబడి పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణం లో పారదర్శకం గా ఎన్నికలు నిర్వహించేందు కు అధికారులు సమన్వయం తో పనిచేయాలని, క్షేత్రస్థాయి లో ఎన్నికల సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30 వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధి లో ని ఏదైనా డివిజన్/వార్డు లో ఓటరు గా నమోదై ఉండవచ్చని తెలిపారు. అయితే ప్రతి పాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే డివిజన్/వార్డుకు చెందిన ఓటరై ఉండాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యం లో అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల లో ఓటర్ల జాబితాలను అందుబాటు లో ఉంచామని, నామినేషన్ పత్రాల పరిశీలన కోసం అవసరమైన సిబ్బందిని నియమించామని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించబడతాయని, ఎవరూ కూడా ఎలాంటి అపోహలు లేదా సందేహాలకు గురికా వద్ద ని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ మున్సిపాలిటీ లో 24,188 మంది ఓటర్లు.........

బాన్సువాడ మున్సిపల్ పరిధిలో 19 వార్డుల్లో 24,188 మంది ఓటర్లు ఉండగా అందులో 11 578 పురుషులు కాగా, 12, 599 మంది స్త్రీలు ఉన్నారు, ఇతరులు 11 మంది ఉన్నారు. బాన్సువాడ మున్సిపాలిటీలో పురుషుల కన్నా మహిళ ఓటర్ల అధికంగా ఉండడం గమనార్హం.

# గణేష్ నగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు -- ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజల సంక్షేమం కోసం ఆకాంక్ష**

కుత్బుల్లాపూర్, జనవరి 28 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గణేష్ నగర్‌లో గల శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాల్లో పాల్గొన్న హన్మంత్ రెడ్డి , స్వామివారి దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, దేవుడి కృపతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, పూజా కార్యక్రమాలు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక భక్తులు, ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# పిచ్చిమొక్కలను తొలగించిన ఎస్సై

గాదిగూడ, జనవరి 28(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని మారేగాం గ్రామ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను బుధవారం ఎస్సై ప్రణయ్ కుమార్ జెసిబి సహాయంతో తొలగించారు.రోడ్డు ప్రమాదాలు నివారించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎస్సై ప్రణయ్ కుమార్ తెలిపారు.వాహనదారులు మితివిరిన వేగంతో వెళ్లి ప్రమాదాల బారిన పడకుండా వేగ నియంత్రణతో వెళ్లి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరాలన్నారు.రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ చర్య చేపట్టామని అన్నారు.

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్...

బోధన్, జనవరి 28(విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ అంకిత్ బుధవారం సందర్శించారు. పట్టణంలోని 38వార్డులకు జరిగే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభించారు. ఈ ప్రక్రియలో భాగంగా పట్టణంలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తో కలిసి అదనపు కలెక్టర్ సందర్శించారు. కేంద్రాల వద్ద చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. నామినేషన్ కేంద్రాలకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బంది కి సూచించారు. రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, డిఈ యోగేష్, ఉన్నారు.

# ఘనంగా సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం..



బోధన్,జనవరి 28(విజన్ ఆంధ్ర) : 18 సంవత్సరాల లోపు యువతీ యువకుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను బుధవారం బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిషోర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువత పెద్ద సంఖ్యలో హాజరై కబడ్డీ, వాలీబాల్, కోకోతో పాటు అథ్లెటిక్స్ గేమ్స్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల ప్రారంభ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి క్రీడా కార్యక్రమాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిషోర్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో సీఎం కప్ పోటీలను నిర్వహిస్తూ గ్రామీణ, పట్టణ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యమని తెలిపారు. మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, క్రీడలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది వంటివని అన్నారు. గ్రామ, పట్టణ స్థాయి నుంచే క్రీడాకారులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ జ్యోతి, విడిసి చైర్మన్ గంగాధర్, పీడీలు సంగీతరావు, సునీత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నగేష్, ప్రవీణ్ నారాయణ, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ ఒంటరి పోరు




మందమర్రి,జనవరి 28(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో సిపిఐ పార్టీ ఒంటిరిగా పోటీ చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్,జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని రామకృష్ణాపూర్ పట్టణ సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కలవేన శంకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో సిపిఐ పార్టీ నుండి అన్ని వార్డుల్లో పోటీలో ఉందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో పొత్తు ధర్మం ఉన్నప్పటికీ స్థానిక ఎన్నికల్లో మిత్ర ధర్మాన్ని పాటించాలని కోరారు. మిత్ర ధర్మాన్ని విస్మరిస్తే కలిసి వచ్చే సెక్యూలర్ పార్టీలతో సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

## దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్..

జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి28 (విజన్ ఆంధ్ర) : 2027లో గోదావరి పుష్కరాలు జరుగనున్న నేపథ్యంలో పుష్కరాలను పకడ్బందీగా నిర్వహించే క్రమంలో బుధవారం జిల్లా కలెక్టర్లు, సంబందిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

జగిత్యాల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.

తెలంగాణలో 2027లో జరగబోయే గోదావరి పుష్కరాలకు సంబంధించి గోదావరి ప్రవహించే జిల్లాల్లో పుష్కరాలకు సంబందించిన ఏర్పాట్లలో భాగంగా పుష్కర ప్రదేశాలను టైర్ - 1, టైర్ - 2, టైర్- 3 లుగా విభజించి వాటికనుగుణంగా వ్యూహాత్మక ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చేపట్టబోయే పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని కోరారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, ఇ.ఇ.పి.ఆర్, ఇ,ఇ,ఆర్ఁడ బి, ఇ.ఇ.ఆర్.డబ్ల్యూ.ఎస్,ధర్మపురి ఆలయ ఈవో, కలెక్టరేట్ ఏవో, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి మహోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్, జనవరి28: (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎస్.ఆర్. నాయక్ నగర్, జీడిమెట్లలో గల శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ (పోచమ్మ) తల్లి దేవస్థానంలో 21వ వార్షిక మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం ప్రత్యేక పూజల్లో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు. పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందిన నర్సారెడ్డి భూపతి రెడ్డి , ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బ రంగారావు, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొనగా, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాలను విజయవంతం చేశారు. దేవస్థానం ప్రాంగణం భక్తుల నామస్మరణలు, పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.

# అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం



**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి**

**-మున్సిపల్ ఎలక్షన్స్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు**

మందమర్రి,జనవరి 28(విజన్ ఆంధ్ర): అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ ఎలక్షన్ ఇంచార్జ్ జూపల్లి కృష్ణారావు కోరారు. బుధవారం మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి కాంగ్రెస్ అభ్యర్థులకు మున్సిపల్ ఎలక్షన్లో గెలుపు కోసం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా వార్డును అభివృద్ధి చేసుకోవడానికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని,దానికి ఇదే తగిన సమయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా పాలన చేస్తుందని, ప్రజల సంక్షేమ కార్యక్రమాలకే అధిక ప్రాధన్యత ఇస్తుందని, అందువల్ల ప్రజల్లో తిరిగే ప్రజా నాయకుడిని గెలిపించుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాధ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, కోర్ కమిటీ సభ్యులు, 22 వార్డుల కౌన్సిలర్ ఆశావాహులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14వ వార్డు కౌన్సిలర్ గా కొత్తకొండ నందిని భాస్కర్ నామినేషన్.

బాన్సువాడ జనవరి 28 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మున్సిపాలిటీ 14 వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ కి చెందిన కొత్తకొండ నంది ని భాస్కర్ బుధవారం నామినేషన్ సమర్పించారు. ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో నేటి నుండి ఈనెల 31 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతున్న నేపథ్యం లో ఆసక్తి గల అభ్యర్థులు తమ నామినేషన్లను ఎన్నికల అధికారులకు సమర్పిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. 14వ వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే వాళ్ళ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే ఏని రవీందర్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కామారెడ్డి ఇన్చార్జి సీతక్క సహాయ సహకారాల తో అభివృద్ధి చేస్తానని ఆమె తెలిపారు. వార్డుల్లో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్తు, రోడ్లు, సమస్యలను పరిష్కరిస్తూ అందరికీ అందుబాటులో ఉండి సేవకురాలుగా పని చేస్తానని హామీ ఇచ్చారు.

# ఆధునిక టెక్నాలజీతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలి



## రాఘవి హాస్పిటల్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

కుత్బుల్లాపూర్, జనవరి 28 (విజన్ ఆంధ్రా): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అధునాతన వైద్య సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి రావాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీలో డాక్టర్ ఆర్.వి. అరుణేంద్ర, డాక్టర్ భార్గవి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "రాఘవి హాస్పిటల్" ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేసే ఆసుపత్రులు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఆధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు, నాణ్యమైన సేవలతో రాఘవి హాస్పిటల్ ప్రజలకు విశ్వసనీయ వైద్య కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. "మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో ఆసుపత్రి దినదినాభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ మాజీ డాక్టర్ రెడ్డి వేణు, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, మక్బూద్ అలీ, సుధీర్, బ్రహ్మానంద చారి తదితరులు పాల్గొని ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# జీడిమెట్ల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**ఈనెల 29 నుంచి ఖోఖో, వాలీబాల్, చెస్, క్యారమ్స్, కబడ్డీ పోటీలు**

**క్రీడాకారులు తప్పనిసరిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి**

కుత్బుల్లాపూర్, జనవరి28: (విజన్ ఆంధ్రా):కుత్బుల్లాపూర్ మండల స్థాయి సీఎం కప్ -- రెండో ఎడిషన్ క్రీడా పోటీలు ఈనెల 29వ తేదీ నుంచి జిల్లా పరిషత్ హై స్కూల్, జీడిమెట్లలో నిర్వహించనున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి. అరుణ జ్యోతి తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల్లో భాగంగా ఖోఖో, వాలీబాల్, చెస్, క్యారమ్స్, కబడ్డీ విభాగాల్లో పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఖోఖో, వాలీబాల్ పోటీల్లో అండర్--18 (బాయ్స్ & గర్ల్స్) విభాగానికి చెందిన, 01-01-2008 తర్వాత జన్మించిన క్రీడాకారులు అర్హులని స్పష్టం చేశారు. చెస్ విభాగంలో సబ్ జూనియర్ అండర్--15 బాలబాలికలు (01-01-2010 తర్వాత జన్మించిన వారు) పాల్గొనవచ్చని, క్యారమ్స్ పోటీల్లో మహిళలు, పురుషులకు వయస్సు పరిమితి లేదని వెల్లడించారు. కబడ్డీ పోటీల్లో పురుషులకు 85 కేజీలు, మహిళలకు 75 కేజీలలోపు బరువు ఉండాలని నిబంధన విధించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు సీఎం కప్ ఆన్?లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పూర్తి చేసి ఉండాలని, రిజిస్ట్రేషన్ ఫారం, ఆధార్ జిరాక్స్, అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎస్?ఎస్?సి మెమో తీసుకొని 29వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్, జీడిమెట్లలో హాజరుకావాలని సూచించారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. మరిన్ని వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ జి. అరుణ జ్యోతి -- 9290496443 నంబర్?లో సంప్రదించాలని కోరారు.

# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను వంద శాతం సాధించాలి

గద్వాల జనవరి (విజన్ ఆంధ్ర): ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో నిర్దేశించిన సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను వంద శాతం చేరుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం ఢిల్లీ నుంచి నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికైన దేశంలోని 112 జిల్లాలలోని 513 బ్లాక్ లకు చెందిన ఆయా జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం ఈనెల 28 నుంచి ఏప్రిల్ 14 వరకు మొత్తం 77 రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా బ్లాక్ లకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకుగాను అధికారులు గ్రామస్థాయి సర్పంచుల నుంచి రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధుల వరకు అందరి సహకారం తీసుకొని ముందుకెళ్లాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికవడంతో ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్నారు. వీసీ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్



మాట్లాడుతూ ఐసిడిఎస్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో 6 నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు తరచూ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. మరుగుదొడ్లు లేని అంగన్వాడి కేంద్రాల్లో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైనన్ని టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. పశువులకు టీకాల విషయంలోనూ 100% లక్ష్యాలను సాధించేలా పనిచేయాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి, గట్టు మండలం ఎంపీడీవో చెన్నయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ హేమలత, పిఆర్ ఏఈ రాజ్ కుమార్, డా. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**చింతల్?లో విఘ్నాన్ సుధా టాలెంట్ స్కూల్?లో ఉచిత వైద్య శిబిరం**

**ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, జనవరి28: (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్, న్యూ వివేకానందనగర్?లో గల విఘ్నాన్ సుధా టాలెంట్ స్కూల్ ప్రాంగణంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, మల్లారెడ్డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానిక ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరం ద్వారా వందలాది మంది ప్రజలు వైద్య సేవలను పొందారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ,"ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి , ప్రజాప్రతినిధులకు అత్యంత ముఖ్యమైన అంశం అని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయి అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు బి. ఆంజనేయులు, వినోద్ జాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, వైద్యులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మజీద్ కమిటీ ముసుగులో ఆర్థిక అక్రమాలు

**అలంగీర్ మస్జీద్ కమిటీపై తీవ్ర ఆరోపణలు**

**10-15 లక్షలు చందాలు, అద్దెలు వ్యక్తిగత ఖాతాల్లో..**

**వక్ఫ్ నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారులు స్పందించాలి**

బోడుప్పల్, జనవరి 28(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద 17వ శతాబ్దంలో కుతుబ్ షాహీలు నిర్మించిన చారిత్రక కుతుబ్?షాహీ అలంగీర్ మస్జీద్ వక్ఫ్ ఆదాయాలకు భారీ గండి ఏర్పడింది. మస్జీద్ కమిటీపై నిధుల దుర్వినియోగం, అనధికార నిర్మాణాలు, బెదిరింపులు వంటి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ వక్ఫ్ బోర్డు చట్టం, 1995 ప్రకారం మస్జీద్ నిధులు పారదర్శకంగా ఉండాలని నియమాలు ఉన్నప్పటికీ, ఇక్కడ గణనీయమైన ఉల్లంఘనలు జరిగాయని స్థానిక ముస్లింలు ఆరోపిస్తున్నారు.

కమిటీ నాయకులు నిధులు మళ్లింపు...

మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఇస్మాయిల్ (టీఎస్ఆర్టీసీ అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్), కోశాధికారి మహమ్మద్ అసిఫ్ అలీ (సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగి) కమిటీ ఏర్పడినప్పటి నుంచి మస్జీద్?కు వస్తున్న చందాలు, డొనేషన్?లు, రోజువారీ సహకారాలను మస్జీదా అధికారిక ఖాతాల్లో కాకుండా తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించారని బహటంగానే చెప్పుకుంటున్నారు.ఇప్పటివరకు 10 నుంచి 15 లక్షల రూపాయల వరకు నిధులు దారి మళ్లించారని ఆరోపణలు వచ్చాయని, ఖర్చుల వివరాలు అడిగితే సమాధానం లేదని మస్జీద్ సమిష్టి సభ్యుడు అబ్దుల్ రహ్మాన్ తెలిపారు.ప్రశ్నించిన వారిపై బెదిరింపులు, దస్తావేజుల ఒత్తిడి ఈ అంశాలపై ముస్లింలు సమాచారం కోరగా, కమిటీ సభ్యులు సరైన లెక్కలు వెల్లడించకుండా, ప్రశ్నించినవారిని భయపెట్టారు. "మేము పాన్ కార్డు, ఆధార్ కార్డులు సమర్పించమని లేటర్?లు రాసి ఒత్తిడి చేశారు. ఇది చట్టవిరుద్ధమని మరో సభ్యురాలు ఫాతిమా ఆరోపించారు. వక్ఫ్ చట్టం ప్రకారం, కమిటీలు ఏటా ఆడిట్ రిపోర్టులు వక్ఫ్ బోర్డుకు సమర్పించాలి, కానీ ఇక్కడ అది జరగలేదని తెలుస్తోంది.

అనధికార దుకాణాలు, అద్దెలు స్వంత ఖాతాలోకి..

మస్జీద్ ముందు వక్ఫ్ బోర్డు, బోడుప్పల్ సర్కిల్ అనుమతులు లేకుండా చిన్న చిన్న వ్యాపారులు చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు.వారి నుండి దౌర్జన్యం అద్దెలు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా వసూలు చేస్తూ నేరుగా అధ్యక్షుడు,కోశాధికారి వ్యక్తిగత ఖాతాల్లోకి వేసుకుంటున్నారని అద్దె ఆలస్యమైతే దుకాణదారులను ఫోన్‌లో బెదిరిస్తున్నారని దుకాణదారులు వాపోతున్నారు.

వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులు విచారణ జరపాలి

"వక్ఫ్ బోర్డు సీఈఓ, డీసీఎంలు తక్షణమే స్పందించి, స్వతంత్ర విచారణ జరిపించాలి. నిధులు, ఆడిట్ రికార్డులు పరిశీలించి, దోషులపై చర్యలు తీసుకోవాలని మస్జీద్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. కమిటీ సభ్యుల నుంచి ఇప్పటివరకు స్పందన లేదు. వక్ఫ్ బోర్డు వర్గాలు విచారణ ఆదేశాలు జారీ చేస్తామని సుముఖంగా తెలిపాయి.ఈ ఘటన మస్జీద్ కమిటీల పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తింది. (మరిన్ని వివరాలు త్వరలో...)

# కాంగ్రెస్ నుంచి బి.ఆర్.ఎస్‌లోకి భారీ చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**

అలంపూర్ జనవరి (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ పరిధిలోని ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కుమార్ మాస్టర్?, వారి బృందం బుధవారం భారీ సంఖ్యలో అలంపూర్ శాసనసభ్యులు విజయుడు సమక్షంలో బి ఆర్ ఎస్. పార్టీలో చేరారు. వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన మధు మాస్టర్ మాట్లాడుతూ కాంగ్రెస్?లో తమకు, బృందానికి గుర్తింపు లభించకపోవడం, ఐజ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ ఏకైక మార్గమని మధు మాస్టర్? తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వావిలాల రంగారెడ్డి,ఎక్లాస్ పురం నరసింహ రెడ్డి,మల్లయ్య, బద్రయ్య, వేమారడ్డి (అడ్వకేట్), పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసు నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష

## -రెండు లక్షల రూపాయలు జరిమానా 190000 రూపాయలు బాధితురాలికి, 10000 ప్రభుత్వానికి పరిహారం

కొమురవెల్లి, జనవరి 28 (విజన్ ఆంధ్ర) : కొమురవెల్లి మండలం గురువన్న పట గ్రామానికి చెందిన దూదేకుల షరీఫుద్దీన్ తండ్రి బడే సాబ్ వయసు 19 (2024) సంవత్సరాలు అనే వ్యక్తి తన ఇంటి పక్కన ఉండే మైనర్ బాలికపై అత్యాచారం చేశాడని బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్ అప్పటి ఎస్ఐ ఎల్ రాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి, చేర్యాల సిఐ ఎల్ శీను పరిశోధన ప్రారంభించి పై నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించడం జరిగింది. ఆ రోజు నుండి ఈరోజు వరకు సిద్దిపేట ఫస్ట్ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టులో విచారణ జరిపి నేరస్థుడిపై నేరం రుజువైనందున నేరస్థుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. నేరస్తుడికి శిక్ష పడడంలో సహకరించిన అప్పటి సీఐఎల్ శ్రీను, ఎస్సై ఎల్ రాజు ప్రస్తుత ఎస్సై టీ మహేష్, పోలీస్ అధికారులు కోర్టు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన అధికారులను పోలీసులను కోర్టు సిబ్బందిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు

# మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రాలను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్

విజన్ ఆంధ్ర జనవరి 28 రాయికల్ : మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో రాయికల్ పట్టణాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను, పలు పోలింగ్ కేంద్రాలను అదనపు ఎస్పి అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ, నిర్వహణ తీరు, భద్రతా ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. అదనపు ఎస్పీ వెంట, ఎస్ ఐ సుధీర్ రావు ఉన్నారు.

# ఉపాధి పథకం పేరు మార్చడం మోడీ ప్రభుత్వానికి తగదు

## ఉపాధి హామీ పథకం పేరు మార్చడానికి వీలు లేదు నిరసన కార్యక్రమంలో -ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్

(విజన్ ఆంధ్ర) 28: చిన్నశంకరంపేట : మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మోడీ మార్చడం తగదని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. బుధవారం చిన్న శంకరంపేట మండలం కోర్వి పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పట్ల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పాల్గొనగా, ఆమె మాట్లాడుతూ 2005 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కేంద్రంలో ప్రవేశపెట్టిందని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధి హామీని తీసుకొచ్చినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంతరావు, పిసిసి అధ్యక్షులు మహేష్



కుమార్ గౌడ్, పిసిసి ప్రతినిధి అనిల్, పీసీసీ ప్రతినిధి ముబాకర్ అలీ ఖాన్, దండాలయ్య చైర్మన్ సుహాసిని, దుబ్బాక ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, సర్వంచుల పురం జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సర్వంచుల పూర్వం మండల అధ్యక్షుడు అలావత్ మోహన్ నాయక్, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, సర్పంచ్ పుల్లారావు తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# రామగుండం పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

## - ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని జనవరి-28(విజన్ ఆంధ్ర) : గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్?ను బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిశ్రమలకు పుట్టినిల్లుగా ఉన్న రామగుండం నియోజకవర్గం దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయడం తగదని సూచించారు.

సింగరేణి, ఎన్టీపీసీ నిధులతో గత పాలకులు ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేశారే తప్ప రామగుండం ప్రగతిని పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన తాను నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నానని తెలిపారు. మార్పు ప్రారంభమైందని, రాబోయే రోజుల్లో ఘనమైన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాధవరావు అధ్యక్షతన జరిగిన

ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యాం కుమార్ గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లక్ష్మయ్య, వేల్పుల నారాయణ, శ్రీ దాస్యం లక్ష్మయ్య, కోల లక్ష్మణ్, మాదాసు రామమూర్తి, పూదరి కుమార్, పందిళ్ళ శ్యాంసుందర్, చంద్రశేఖర్ రెడ్డి, తగరపు శంకర్, నిట్టూరి జీవన్ బాబు, జక్కం సత్యనారాయణ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి మున్సిపాలిటీలోని 9వ వార్డుకు నామినేషన్ వేసిన వడ్డేపల్లి అజయ్ కుమార్

అలంపూర్ జనవరి 28(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన రామచంద్ర నగర్ కాలనీకు (9వ వార్డు) మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు తనయుడు మాజీ కౌన్సిలర్ అజయ్ కుమార్ అధికారికంగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ, వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు ప్రకటించారు.

# భక్తుల మౌలిక వసతుల కల్పనకు 89.50 లక్షల అభివృద్ధి పనులు

## ... స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్ పూర్, జనవరి 28 (విజన్ ఆంధ్ర): స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ పరిధిలోని మినీ శ్రీ సమ్మక్క--సారక్క జాతరలలో పలు అభివృద్ధి పనులను స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి బుధవారం ప్రారంభించారు. వేలేరు మండలం పీచర, చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి-కొండాపూర్, లింగంపల్లి, గార్లగడ్డ తండా-ఫతేపూర్, స్టేషన్ ఘనపూర్ మండలం జిట్టేగూడెం-తాటికొండ, ఇప్పగూడెంలలోని శ్రీ సమ్మక్క--సారక్క జాతరలకు వచ్చే భక్తుల కోసం మౌలిక వసతుల కల్పనకు 89.50 లక్షలతో చేపట్టిన త్రాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, హై మాస్ ఫ్లడ్ లైట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకొని ఎత్తు బంగారం మొక్కును చెల్లించారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భక్తుల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా నియోజకవర్గంలో నిర్వహించే శ్రీ సమ్మక్క--సారక్క జాతరలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తున్నామని



తెలిపారు. జాతర నిర్వహణకు సంబంధించి త్రాగునీటి సరఫరా, విద్యుత్ ఏర్పాట్లు, మరుగుదొడ్లు, రహదారి మరమ్మత్తులు, లైటింగ్, పారిశుధ్య చర్యలు, వైద్య శిబిరాలు, పోలీస్ బందోబస్తు వంటి అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట్ల విశ్రాంతి కేంద్రాలు, షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. ఆయన వెంటస్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండ- జిట్టగూడెం శివారులోని సమ్మక్క సారలమ్మ జాతరలో గౌరవ అధ్యక్షుడు చల్ల సుధీర్ రెడ్డి రెండు గ్రామాల సర్పంచులు మారపాక సుజన, భూక్య బాలు. ఇప్పగూడెం, రంగరాయ గూడెం, కోమటి గూడెం సరిహద్దులో జరిగే చింతగట్టు సమ్మక్క సారలమ్మ జాతర కోసం చైర్మన్ తోట వెంకన్న సర్పంచులు మందపురం రాణి, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పనికర సోమయ్య, ఈవో ప్రసన్న, దేవాదాయ శాఖ సిబ్బంది వెంకటయ్య, రమేష్. చిల్పూర్ మండలంలోని లింగంపల్లిలో చైర్మన్ కండ్ల కోల శ్రీనివాస్, ఈవో అనిల్ చిల్పూర్ లో చైర్మన్ బొల్లా రాజ్ కుమార్, సర్పంచ్ నలిమెల అనిత. ఫతేపూర్ లో చైర్మన్ యాకూబ్ సర్పంచులు లక్ష్మీ ఉమ్లా నాయక్, నవీన్ నాయక్. శ్రీపతి పల్లి కొండపూర్ సమ్మక్క సారక్క జాతరలో చైర్మన్ యోగానంద రెడ్డి, వైస్ చైర్మన్ రంగు రమేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి సీఎం కప్ పోటీలలో గ్రీన్ వుడ్ విద్యార్థుల విజయకేతనం

విజన్ ఆంధ్ర జనవరి 28 రాయికల్ : రాయికల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో జరిగిన మండల స్థాయి సీఎం కప్పు పోటీలలో గ్రీన్ వుడ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు దీనిలో గర్ల్స్ విభాగంలో మండల స్థాయిలో వాలీ వాలీబాల్ విభాగంలోమొదటి స్థానం లో మరియు ఖో ఖో విభాగంలో రెండో స్థానంలో నిలిచారు.దీనిలో ముఖ్య అతిథులుగా అడిషనల్ శేషాద్రిని రెడ్డి మరియు రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్ రావు,ఎంపీడీవో బి.చిరంజీవి, మండల విద్యాధికారి రాఘవులు పిడి కృష్ణ ప్రసాద్ మరియు వివిధ పాఠశాలల పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు

## కొయ్యూర్‌లో ఉచిత వైద్య శిబిరం

మల్హర్, జనవరి 28 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూర్ గ్రామపంచాయతీ లో బుధవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లె భక్తుల సౌకర్యార్థం తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం – కొయ్యూరు పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. సమ్మక్క సారాలమ్మ మేడారం మహా జాతర వెళ్లే భక్తులకు ప్రయాణికులకు ఉచితంగా వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లకావత్ నవేందర్ మాట్లాడారు. జాతర సందర్భంలో రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సేవలందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఆరోగ్య శాఖకు వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, వైద్యాధికారి డాక్టర్ నిహారిక, వార్డ్ సభ్యులు లాకావత్ లక్ష్మి, తిరుపతి, శేషివర్ధన్,రవళి, సారమ్మ, శ్యామల, మధుసూదన్, మమత, రాము, బాపురెడ్డి, ఏఎన్ఎం లు, ఆశావర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం

### -కర్ల రాజేష్ కుటుంబానికి ఈడబ్ల్యూఎస్ సొసైటీ అండగా ఉంటుంది

కోదాడ, జనవరి 28 (విజన్ ఆంధ్ర): సమాజంలో అట్టడుగు, అణగారిన వర్గాల అభివృద్ధికి ఈడబ్ల్యూఎస్ సొసైటీ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంస్థ వైస్ చైర్మన్ శ్రీనివాస్ బహదూర్ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలో ఇటీవల మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ నివాసానికి సొసైటీ వ్యవస్థాపకులు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆదేశాల మేరకు వెళ్లి రాజేష్ తల్లి లలితమ్మకు తక్షణ సహాయం కింద లక్ష రూపాయల చెక్కును అందజేశారు. రాజేష్ కుటుంబానికి భవిష్యత్తులో కూడా తమ సంస్థ ద్వారా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు, అభాగ్యులకు తమ సంస్థ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ కడమంచి సహదేవ్, ఈసీ మెంబర్లు మొహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, నరేష్, స్థానిక నాయకులు ఏపూరి రాజు, గంధం యాదగిరి, కుడుముల లక్ష్మీనారాయణ, కాంపాటి పుల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ భారత్‌లో భాగంగా రహదారిపై ఉన్న దుబ్బ మట్టిని తొలగించిన సర్పంచ్

తుంగతుర్తి, జనవరి 28 (విజన్ ఆంధ్ర): ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయి బాబా ఆధ్వర్యంలో రహదారిపై పేరుకుపోయిన దుబ్బ మట్టిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలోని ప్రధాన రహదారిపై మట్టి పేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ చొరవ తీసుకుని వెంటనే శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. రహదారిని శుభ్రం చేయడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెపాక సాయి బాబా మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛ



భారత్ లక్ష్యాలను గ్రామ స్థాయిలో అమలు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పంచాయతీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని సర్పంచ్ చేపట్టిన చర్యలను అభినందించారు.

## నూర్ బాషా దూదేకుల కులస్థులు రాజకీయంగా ఎదగాలి...

### -కోదాడ మున్సిపాలిటీ ఎన్నికలలో జనసేన పార్టీ పోటీకి సిద్ధం

### -ఉమ్మడి నల్లగొండ జిల్లా జనసేన పార్టీ ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి

కోదాడ, జనవరి 28 (విజన్ ఆంధ్ర) : కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ అన్ని వార్డులకు పోటీకి సిద్ధంగా ఉందని ఉమ్మడి నల్లగొండ జిల్లా జనసేన పార్టీ ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి అన్నారు .కోదాడ పట్టణంలోనే బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కోదాడ పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ అన్ని వార్డులలో పోటీ చేయటానికి సిద్ధంగా ఉందని వారు సమావేశంలో వివరించారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌లు ఉప సర్పంచ్ లు వార్డ్ నెంబర్లు 50 శాతం పైగా సీట్లు వచ్చాయని వారు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతానికి పాత కమిటీలు అన్ని రద్దయినాయని వారు వివరించారు ఈ సందర్భంగా వారు కొన్ని వార్డుల అభ్యర్థులను ప్రకటించారు. 1వ వార్డు అభ్యర్థి ఒట్టికూటి శిరీష సైదయ్య



గౌడ్, 7వ వార్డు తిరుమల చారి, 8వ వార్డు రాయల సునీత, 14వ వార్డు ఒట్టుకోటి కొండయ్య, 17వ వార్డు ఒట్టుకూటి సైదయ్య గౌడ్, 20వ వార్డు మాగి కళ్యాణ్ చక్రవర్తి, 33 వ వార్డు నెమ్మది గురుస్వామి, ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కుడుముల ప్రశాంత్, చిలుకూరు మండల మాజీ అధ్యక్షులు అంజి, మునగాల మండలం మాజీ అధ్యక్షులు అంజి, చిలుకూరు మండల ఉపాధ్యక్షులు ఇస్లావత్ ఉపేందర్, కొండయ్య, సైదయ్య, తిరుమల చారి శెట్టి సూర్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూముల రక్షణకు సిపిఐ నేతల ఆందోళన

### అక్రమ కబ్జాలను అడ్డుకోవాలని రెవెన్యూ అధికారికి వినతి పత్రం; భూ కబ్జాలను ఆపకపోతే రిలే నిరాహార దీక్షలకు సిద్ధం అని హెచ్చరిక

కుత్బుల్లాపూర్, జనవరి 28 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం రెవెన్యూ డివిజన్లోని జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టుపక్కల ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ బుధవారం స్పష్టంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సిపిఐ నాయకుల తో కలిసి రెవెన్యూ అధికారులు ఆర్.ఐ కరీముల్లా వద్ద వినతి పత్రం అందజేశారు. జిల్లా అంతటా అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అవినీతి కారణంగా అన్యాక్రమించబడుతున్నాయని, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల కొత్త కబ్జాలు కూడా జరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు హెచ్చరించారు -- సమస్యకు తక్షణ పరిష్కారం లేకపోతే, వచ్చే వారం ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా



రిలే నిరాహార దీక్షలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల కోశాధికారి సదానంద్, సిపిఐ నాయకులు ఇమామ్, వంశీ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ నేతల ఈ ప్రకటన, జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూముల రక్షణకు స్థానిక కమ్యూనిటీ, అధికారులు మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తోంది. ఈ విషయంలో తక్షణ స్పందన లేకపోతే, నిరాహార దీక్షల రూపంలో పెద్దగా ఆందోళన వెలువడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు.

## సారలమ్మ దేవత ఊరేగింపులో శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్ జిఎం సత్యనారాయణ

నస్పూర్, జనవరి 28 (విజన్ ఆంధ్ర) : శ్రీరాంపూర్ ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎన్. సత్యనారాయణ, అరుణ ముక్కిడి పోచమ్మ గుడి వద్దకు కంకవనం నుండి సారలమ్మ దేవతను ఊరేగింపుగా తీసుకువచ్చి, పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ... సమ్మక్క సారలమ్మ జాతరను దిగ్విజయం చేయాలని, అలాగే జాతరలో అన్ని వసతులను ఏర్పాటు చేసిన వివిధ విభాగాల అధిపతులను అభినందించారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాల వారు అందరూ ముక్కిడి పోచమ్మ దగ్గర ఉన్న సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకోగలరని, సమ్మక్క సారలమ్మ దేవతల దివ్య ఆశీస్సులు శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పుర ప్రజల పైన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా, ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ కుర్మా రాజేందర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ అధికారి ఏ. వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి జక్క రెడ్డి, కమ్యూనికేషన్ సెల్ అధికారి ఎస్. సురేందర్, సీనియర్



పిఓ మురళి, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, ఉపాధ్యక్షులు కొట్టె కిషన్ రావు, సేవ కార్యదర్శి కొట్టె జ్యోతి, ఆలయ పూజారి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్

**కాలనీ సమస్యలపై చర్చ -- సానుకూల స్పందన తెలిపిన మాజీ శాసనసభ్యులు**

కుత్బుల్లాపూర్, జనవరి ( విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని నూతనంగా ఏర్పాటైన కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (గాజులరామారం) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షాపూర్‌లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కాకతీయ హిల్స్ కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అసోసియేషన్ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ సమస్యల పరిష్కారానికి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



నాయకులు బుచ్చి రెడ్డి గారు, కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు యాకూబ్ అలి, వీరేందర్, వేణుగోపాలరావు, రవికుమార్, వెంకటేష్‌తో పాటు పలువురు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి



చేవెళ్ల,జనవరి 28 (విజన్ ఆంధ్ర): పాఠశాలల బలోపేతంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాలు కీలక పాత్ర పోషించాలి అని మండల విద్యాధికారి ఎల్. పురన్ దాస్ అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో టియుటిఎఫ్ (తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) మండల శాఖ రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన స్థానిక ప్రధానోపాధ్యాయురాలు మెహ్రూన్నీసా బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. మునీర్ పాషా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. శివానందం, బి. అనంతయ్యలతో కలిసి ఆవిష్కరించారు. నూతనంగా ఎన్నికైన మండల నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మునీర్ పాషా మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన డీఏలు, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సరెండర్ బిల్లులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికే అమలు కావలసిన పీఆర్‌సీ విషయంలోనూ జాప్యం జరుగుతోందని, సీపీఎస్ రద్దుపై ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మంజూరైన డీఏను వాయిదాల విధానం కాకుండా ఒకేసారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ విధులను ఉపాధ్యాయులకు సమీప మండలాల్లోనే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టియుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు కే. దయానందం, మహిళా ఉపాధ్యక్షులు శ్రీరత్న, కార్యదర్శులు మమత, యూసుఫ్, వాసంతి, ఫర్హీన్ అంజుమ్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ

చేవెళ్ల,జనవరి 28 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణను సద్వినియోగం చేసుకుని భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు సిద్ధంగా ఉండాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత సూచించారు. బుధవారం కళాశాలలో సెకండ్ ఇయర్, ఫైనల్ ఇయర్ బి.ఏ., బికాం, బి.ఎస్‌సి. విద్యార్థుల కోసం రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించనున్న సాఫ్ట్ స్కిల్స్, ప్లేస్‌మెంట్ శిక్షణకు సంబంధించిన ఓరియంటేషన్‌లో ఆమె మాట్లాడారు. ఫిబ్రవరి 5 నుంచి ప్రారంభమయ్యే ఆరు రోజుల శిక్షణ ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఇంటర్వ్యూ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, ఉపాధి సామర్థ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రిలయన్స్ ఫౌండేషన్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ వై. పవన్ నిర్వహించి శిక్షణ లక్ష్యాలు, విధానం, ప్రయోజనాలపై విద్యార్థులకు వివరించారు. శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థలు, బ్యాంకింగ్, ఆర్థిక రంగాల ప్రతినిధులతో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ సమన్వయకర్త ఎ. కవితతో పాటు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ...

బోధన్, జనవరి 28(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన నానినేషన్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను ఏసీపీ శ్రీనివాస్ పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పట్టణంలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సీఐ వెంకటనారాయణ తో కలిసి ఏసీపీ బుధవారం సందర్శించారు. కేంద్రాల వద్ద బందోబస్తూ తీరును పర్యవేక్షించారు. నామినేషన్ కేంద్రాలకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తగిన బందోబస్తు ను ఏర్పాటు చేయాలని సిబ్బంది కి సూచించారు. పట్టణ ఎస్ఐ లు భాస్కరా చారి, మనోజ్ లు ఉన్నారు.

# కామ్రేడ్ యాదగిరి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి



**సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్..**

బోధన్, జనవరి 28(విజన్ ఆంధ్ర) : కామ్రేడ్ కర్నాటి యాదగిరి ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నాయకుడని, ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి ఈ దేశంలో కార్మికుల, ప్రజలుకష్టాలు పోవాలని ఒక మనిషిని మరొక మనిషి దోపిడి చేయని వ్యవస్థ రావాలని సమ సమాజ స్థాపనకై తన తుది శ్వాస వరకు పనిచేసిన వ్యక్తి అని ఆయన నమ్మిన ఆశయాల కోసం పనిచేయాలని బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ పిలుపునిచ్చారు. బుధవారం బోధన్ పట్టణంలోని తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవన్ లో కామ్రేడ్ యాదగిరన్న ప్రథమ వర్ధంతికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1న కామ్రేడ్ యాదగిరి ప్రథమ వర్ధంతిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాయత్రీ నగర్ లో గల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు ఎండి ఇర్షాద్ పాషా, నాగేశ్వర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సాయి బాబా, జిల్లా నాయకులు రమేష్, దేవయ్య, లాలయ్య విద్యార్థి సంఘ నాయకులు భాను, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రంథపాలకున్ని ఘనంగా సన్మానించిన డిసిఓ శోభారాణి

అలంపూర్ జనవరి 28(విజన్ ఆంధ్ర): ఇటిక్యాల : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గ్రంథపాలకునిగా పనిచేస్తున్న సిహెచ్ నాగరాజు ఈనెల 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఏం సంతోష్ చేతుల మీదుగా జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రంథపాలకునిగా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలను సందర్శించిన జోగులాంబ గద్వాల జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి అయిన శోభారాణి పాఠశాలకు వచ్చి ఉత్తమ గ్రంథాలయ అధికారిని ప్రత్యేకంగా అభినందించి శ్యాలువాతో ఘనంగా సన్మానించి ముందు ముందు ఇంకా మీ యొక్క సేవలను విద్యార్థులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

గద్వాల జనవరి 28(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా లో నడిగడ్డ ప్రజల ఇలవేల్పు అయిన శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ అమ్మవారి పరశు రాముడు బ్రహ్మోత్సవాలు ( గద్వాల జాతర) సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి క్రిష్ణమోహన్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగింది. ముందుగా వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే సతీమణి కి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సతీమణి కి ఆలయం కమిటీ చైర్మన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో పురేందర్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఆలయం కమిటీ చైర్మన్ కురవ సతీష్, డైరెక్టర్స్ మధుమతి , రాధా రెడ్డి , నాయకులు ప్రవీణ్ , రాముడు, దేవేందర్, పవన్ యాదవ్ , నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అసత్య ఆరోపణలు చేయడం దివాళాకోరితనం

**వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ దే గూడెం రాములు యాదవ్**

మర్పల్లి:బీజేపీ నాయకులు సైతం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను దేశంలోనే అత్యుత్తమ స్పీకర్గా కొనియాడుతున్నారని, అయినా కూడా బీఆర్ఎస్ నాయకులు రాజకీయ కక్షతో అసత్య ఆరోపణలు చేయడం వారి దివాళాకోరితనానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈటీవల ఒక ప్రముఖ టీవీ ఛానెల్ నిర్వహించిన డిబేట్‌లో ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్వయంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పనితీరును ప్రశంసించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని ఆయన గుర్తు చేశారు. ప్రత్యర్థి పార్టీల నేతలే స్పీకర్ పనితీరును మెచ్చుకుంటుంటే, బీఆర్ఎస్ నేతలు వాస్తవాలను విస్మరించి తప్పుడు ప్రచారాలకు పాల్పడటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. వికారాబాద్ మున్సిపల్ ఎన్నికలపై మాట్లాడుతూ, ప్రజలంతా కాంగ్రెస్ పాలనపై విశ్వాసం ఉంచారని, అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు వెల్లువెత్తుతున్నదని తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చారని, మరోసారి కూడా అదే తీర్పు పునరావృతం కానుందని గూడెం రాములు యాదవ్ స్పష్టం చేశారు. సభను నిష్పక్షపాతంగా, రాజ్యాంగబద్ధంగా నడిపిస్తున్న స్పీకర్‌పై లేనిపోని ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రత్యక్ష దాడి అని స్పష్టం చేశారు. రాజ్యాంగ సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరించారు.

# బోడుప్పల్‌లో జెఎన్ఏ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

బోడుప్పల్,జనవరి28(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అయోధ్య నగర్ కాలనీలో జెనిగే ఆంజనేయులు నిర్మించిన జెఎన్ఏ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ ను ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచ్చేసి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి తో కలిసి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు మాట్లాడుతూ, బోడుప్పల్ ప్రాంత అభివృద్ధిలో ఇలాంటి ఆధునిక కన్వెన్షన్ హాళ్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ హాల్ వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ జెడ్పిటీసీ మంద సంజీవరెడ్డి, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు రాసాల వెంకటేశ్ యాదవ్, బింగి జంగయ్య యాదవ్, సామల పవన్ రెడ్డి,చీరాల నర్సింహ్మా,నాయకులు కొత్త రవి గౌడ్, బందరం శ్రీధర్ గౌడ్, సామల జయేందర్ రెడ్డి గార్లు పాల్గొన్నారు.

# మైలారంలో ఉచిత పశు వైద్య శిబిరం

బాన్సువాడ జనవరి 28 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ నియోజకవర్గం లోని నసురుల్లాబాద్ మండల పరిధి లోని మైలారం గ్రామం లో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బాల హరిచంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ భాస్కర్ ప్రారంభించారు. శిబిరంలో గర్భకోశ చికిత్స పశువులకు 22 కృత్రిమ గర్భధారణ, 4 సాధారణ చికిత్స, 7 నట్టల నివారణ, మొత్తం 55 పశువులకు గాను పశువు గణ అభివృద్ధి సంస్థ వారు ఉచితంగా మందులను పంపించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణ పై రైతులు కనీస అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం వైద్యాధికారి మారుతి పశువులకు చికిత్స నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత పశువైద్య శిబిరంలో సూపర్వైజర్ తిరుపతి, వైద్యులు తుకారాం, వెంకటేష్, గోపాల మిత్రలు జనుపాల. సాయిలు, అంజని కుమార్ రైతులు పాల్గొన్నారు.

# పారామెడికల్ హెల్త్ స్టాఫ్ అందరికి హెపటైటిస్ బి వాక్సిన్ వేయించుకోవాలి



**డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప**

గద్వాల జనవరి (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా పాత డీఎంహెచ్ఓ ఆఫీస్ నందు బుదవారం పారామెడికల్ స్టాఫ్ అందరు హెపటైటిస్ బి వాక్సిన్ వేయించుకోవాలని, డిప్యూటీ డిఎంహెచ్వో, డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప తెలిపారు. ఎం సి హెచ్ సెంటర్ నందు వ్యాక్సిన్ని లాంచ్ చేశారు. అనంతరం సిబ్బంది అందరికీ వ్యాక్సిన్ వేయించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నవారు జిల్లాలో ఉన్నవారు అందరూ కూడా మూడు డోసులు వ్యాక్సిన్ వేయించుకోవాలని, 1వ డోస్ జనవరి నెలలో, రెండవ డోసు ఫిబ్రవరి నెలలో, మూడవ డోసు బూస్టర్ జూన్ 2026 లో వేసుకోవాలని అన్నారు. ఇట్టి వ్యాక్సిన్ 1.0.. ఎం ఎల్ ఏంట్రా మస్కులర్ లెఫ్ట్ అప్పర్ ఆర్మ్, వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ అస్గార్ అలీ, డిస్టిక్ వ్యాక్సిన్ మేనేజర్ నరేంద్రబాబు, జిల్లా డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఏ ఎస్ ఓ తిరుమలేష్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న, డిడియం రామాంజనేయులు, ఎం సి ఎచ్ సెంటర్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రోగ్రామ్ ఆఫీసర్, జిల్లా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సామూహిక మరుగుదొడ్ల సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన

నడిగూడెం జనవరి 28 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ మిషన్ పథకం ద్వారా చేపట్టనున్న సామూహిక మరుగుదొడ్ల సముదాయ నిర్మాణ పనులకు నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్, రామాపురం సర్పంచ్ భూతుకూరి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగ్రామంలో మరుగుదొడ్లు లేని గృహాలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని ప్రజలను కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మండలంలో అభివృద్ధి పనులకు అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాల్సూర్ నాయక్, ఏపీఓ రవి, ఏపీఎం దుర్గా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జీపీఓ కోటయ్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు



దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, దున్నా మనీషా ప్రదీప్, నాగవరపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీను, గుండు చిన్న శ్రీను,కాసాని శివకృష్ణ,కత్తి విజయ్, రసీద్,ఈసీ శ్రీనివాస్,టీ.ఏ. అంజిరెడ్డి,సీఓలు విజయ్, కృష్ణ, సీసీ శ్రీనివాసరావు, వెలుగు సిబ్బంది జ్యోతి, ఉమా,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు లక్ష్మీ, శ్రీలేఖ,అలివేలమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహానికే సీఎం కప్ క్రీడలు



**మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్**

నడిగూడెం,జనవరి 28 (విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 2025 రెండో విడత సీఎం కప్ క్రీడలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయిలో పాల్గొని గ్రామం, మండలానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం,రామాపురం సర్పంచులు దున్నా శ్రీనివాస్,బూత్కూరి వెంకటరెడ్డి,తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఎంఈఓ ఉపేందర్ రావు,ఎంపీఓ విజయలక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,ఆర్ఐలు గోపాలరావు,మల్సూర్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,జీపీఓ కోటయ్య,ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు,నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇస్రో కేంద్రాన్ని సందర్శించడానికి వెళ్తున్న కోనాపూర్ విద్యార్థిని.

**అభినందించిన తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు........**

బాన్సువాడ జనవరి 28 (విజన్ ఆంధ్ర). ఇస్రో కేంద్రాన్ని సందర్శించడానికి వెళ్తున్న కోనాపూర్ విద్యార్థి ని జి. శైలజ. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జి శైలజ అక్టోబర్ నెల లో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆసీస్ సంఘం నిర్వహించిన భారతదేశం అంతరిక్ష విజ్ఞానాని కి చేసిన సేవలు అనే అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి పోటీ పరీక్షలు ఎంపికైంది. పాఠశాల ప్రధానో పాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ. నేడు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరుతుందని విద్యార్థిని తోపాటు గైడ్ టీచర్ గా నాగరాణి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఇస్రో సందర్శన లో భాగం గా అక్కడ ఉన్న మ్యూజియం, లాంచ్ ప్యాడ్, కొల్లేటి సరస్సు అదే విధంగా రాకేట్ల ను తయారు చేసే విధానం చూడడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఇలాంటి మంచి అవకాశాలు కల్పిస్తున్న కామారెడ్డి జిల్లా కలెక్టర్ డీఈఓ కి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు లో ఇలాంటి అవకాశాల ను మరెన్నో అధిరోహించాలని పాఠశాల తరఫున ఉపాధ్యాయు ల తరఫున ఆశ భావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా



విద్యార్థి ని జి. శైలజ మాట్లాడుతూ. ఇస్రో కేంద్రాన్ని సందర్శించడానికి వెళ్తున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని, అక్కడి విషయాలని ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని ఆశగా ఉందని ఇంకా భవిష్యత్తు లో మరెన్నో సాధించాలని సంతోషం వ్యక్తం చేసింది. సందర్శనకు ఎంపిక కావడానికి నాకు మా హెచ్ ఎం, ఉపాధ్యాయులు అమ్మ నాన్నలు ఎంతో ప్రోత్సహించారని తెలిపింది. ఈ కార్యక్రమం లో ప్రధానో పాధ్యాయులు శేఖర్ నబి రమేష్, అంజయ్య, నర్సింగ్ రావు, నర్సింలు, ప్రేమ్, స్నేహలత, సుజాత, అనిత, శివ ప్రసాద్, చందర్, శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి...

**-ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్.**

గోదావరిఖని జనవరి-28(విజన్ ఆంధ్ర): గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్‌ను బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిశ్రమలకు పుట్టినిల్లుగా ఉన్న రామగుండం నియోజకవర్గం దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయడం తగదని సూచించారు. సింగరేణి, ఎన్టీపీసీ నిధులతో గత పాలకులు ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేశారే తప్ప రామగుండం ప్రగతిని పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన తాను నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నానని తెలిపారు. మార్పు ప్రారంభమైందని, రాబోయే రోజుల్లో ఘనమైన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి పూర్తి సహాయ సహకారాలు



అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గద్దం శ్యాం కుమార్ గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లక్ష్మయ్య, వేల్పుల నారాయణ, శ్రీ దాస్యం లక్ష్మయ్య, కోల లక్ష్మణ్, మాదాసు రామమూర్తి, పూదరి కుమార్, పందిళ్ళ శ్యాంసుందర్, చంద్రశేఖర్ రెడ్డి, తగరపు శంకర్, నిట్టూరి జీవన్ బాబు, జక్కం సత్యనారాయణ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# సారలమ్మ దేవత ఊరేగింపులో శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్

నస్పూర్, జనవరి 28 (విజన్ ఆంధ్ర) : శ్రీరాంపూర్ ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎన్. సత్యనారాయణ, అరుణ ముక్కిడి పోచమ్మ గుడి వద్దకు కంకవనం నుండి సారలమ్మ దేవతను ఊరేగింపుగా తీసుకువచ్చి, పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ... సమ్మక్క సారలమ్మ జాతరను దిగ్విజయం చేయాలని, అలాగే జాతరలో అన్ని వసతులను ఏర్పాటు చేసిన వివిధ విభాగాల అధిపతులను అభినందించారు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాల వారు అందరూ ముక్కిడి పోచమ్మ దగ్గర ఉన్న సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకోగలరని, సమ్మక్క సారలమ్మ దేవతల దివ్య ఆశీస్సులు శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పుర ప్రజల పైన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ కుర్మా రాజేందర్, ఇందారం ఉపరితర గని ప్రాజెక్ట్ అధికారి ఏ. వెంకటేశ్వర రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి జక్క రెడ్డి, కమ్యూనికేషన్ సెల్ అధికారి ఎస్. సురేందర్, సీనియర్ పిఓ మురళి, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సేవ కార్యదర్శి కొట్టే జ్యోతి, ఆలయ పూజారి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూముల రక్షణకు సిపిఐ నేతల ఆందోళన

**- అక్రమ కబ్జాలను అడ్డుకోవాలని రెవెన్యూ అధికారికి వినతి పత్రం;**
**- భూ కబ్జాలను ఆపకపోతే రిలే నిరాహార దీక్షలకు సిద్ధం అని హెచ్చరిక**

కుత్బుల్లాపూర్, జనవరి 28 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం రెవెన్యూ డివిజన్లోని జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టుపక్కల ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ బుధవారం స్పష్టంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సిపిఐ నాయకుల తో కలిసి రెవెన్యూ అధికారులు ఆర్.ఐ కరీముల్లా వద్ద వినతి పత్రం అందజేశారు. జిల్లా అంతటా అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అవినీతి కారణంగా అన్యాక్రమించబడుతున్నాయని, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల కొత్త కబ్జాలు కూడా జరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు హెచ్చరించారు -- సమస్యకు తక్షణ పరిష్కారం లేకపోతే, వచ్చే వారం ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ



జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల కోశాధికారి సదానంద్, సిపిఐ నాయకులు ఇమామ్, వంశీ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ నేతల ఈ ప్రకటన, జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూముల రక్షణకు స్థానిక కమ్యూనిటీ, అధికారులు మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తోంది. ఈ విషయంలో తక్షణ స్పందన లేకపోతే, నిరాహార దీక్షల రూపంలో పెద్దగా ఆందోళన వెలువడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్

విజన్ ఆంధ్ర జనవరి 28 రాయికల్ : మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల ప్రారంభమైన నేపథ్యంలో రాయికల్ పట్టణాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను, పలు పోలింగ్ కేంద్రాల ను అదనపు ఎస్పి అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి



ఐపీఎస్ పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ, నిర్వహణ తీరు, భద్రతా ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. అదనపు ఎస్పీ వెంట, ఎస్ ఐ సుధీర్ రావు ఉన్నారు.

# స్వచ్ఛ భారత్‌లో భాగంగా రహదారిపై ఉన్న దుబ్బ మట్టిని తొలగించిన సర్పంచ్

తుంగతుర్తి, జనవరి 28 (విజన్ ఆంధ్ర): ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయి బాబా ఆధ్వర్యంలో రహదారిపై పేరుకుపోయిన దుబ్బ మట్టిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలోని ప్రధాన రహదారిపై మట్టి పేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ చొరవ తీసుకుని వెంటనే శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. రహదారిని శుభ్రం చేయడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెపాక సాయి బాబా మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛ భారత్ లక్ష్యాలను గ్రామ స్థాయిలో అమలు చేయడమే తమ ప్రధాన



లక్ష్యమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పంచాయతీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని సర్పంచ్ చేపట్టిన చర్యలను అభినందించారు.

# వార్త సమాచారం వేగంగా అందించడంలో విజన్ ఆంధ్ర ముందుంటుంది

అనంతగిరి, జనవరి 28 (విజన్ ఆంధ్ర): వార్త సమాచారం వేగంగా అందించడంలో విజన్ ఆంధ్ర ముందుంటుందని అనంతగిరి తహశీల్దార్ హిమబిందు, అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం లో విజన్ ఆంధ్ర దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రభుత్వానికి ప్రజలకి వారదిలా ఉంటూ మంచి కథనాలు అందించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా పత్రికా రంగం చేసే సేవలను గుర్తు చేసారు. విజన్ ఆంధ్ర పత్రిక అవగాహనా కథనాలతో ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. అనంతరం విజన్ ఆంధ్ర యాజమాన్యానికి,స్థానిక మండల రిపోర్టర్, కోదాడ ఇంచార్జ్ గరిడేపల్లి రాము కు శుభాకాంక్షలు తెలిపారు. మీడియా రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకొని మెరుపు వేగంతో వార్తల అందిస్తూ విజన్ ఆంధ్ర దినదినాభివృద్ధి చెంది మరిన్ని సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఇంచార్జ్ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్‌లో మొదటి రోజు నాలుగు నామినేషన్లు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 28: తెలంగాణ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా బుధవారం రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నలుగురు నామినేషన్ వేయడం జరిగిందని మున్సిపల్ ఎన్నికల అధికారి టి మల్లిఖార్జున్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటిరోజు నలుగురు అభ్యర్థులు వారి వివరాలు బైరి శ్రీనివాస్–,13వ వార్డు ఇండిపెండెంట్, గోనెల మధుకర్ 12వ వార్డు–బిఆర్ఎస్, దండి లక్ష్మి 14వ వార్డు– కాంగ్రెస్,ఉప్పుల రాంరెడ్డి– 13 వ వార్డ్ బిఎస్పి తరుపున నామినేషన్లు వేశారని తెలిపారు.నామినేషన్ వేసే అభ్యర్థులకు ఏలాంటి ఇంబందులున్న విచారణ కౌంటర్ మరియు నామినేషన్ తీసుకొనుటకు వార్డుల వారిగా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాట్లు చేశామాన్నారు.

# మున్సిపల్ 7వ వార్డు బరిలో చిత్తారి పద్మ రవీందర్

## 7 వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 28: తెలంగాణ రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతుంది. ఈ సందర్బంగా మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 7 వార్డులో చిత్తారి పద్మరవీందర్ బరిలోదిగేందుకు సిద్ధమవుతున్నారు. మున్సిపల్ రాజకీయాల్లో చిత్తారి పద్మ రవీందర్ తనదైన శైలిలో ప్రచారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో చిత్తారి పద్మరవీందర్ కు మంచి పేరు ఆదరణ ఉందని,గతంలో రెండు సార్లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఏడవ వార్డు కౌన్సిలర్ గా ప్రజలకు సేవలు అందించారు.వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన చిత్తారి పద్మరవీందర్ అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉండటంతో వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చిత్తారి పద్మ రవీందర్ ను కౌన్సిలర్ గాగా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను అభ్యర్థి చిత్తారి పద్మారవీందర్ కోరుతున్నారు.

# భాజపా తోనే అభివృద్ధి సాధ్యం...

## వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు...

కోనరావుపేట జనవరి 28 (విజన్ ఆంధ్ర): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో ని పలు గ్రామాలలో భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు పర్యటించారు. అందులో భాగంగానే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల ద్వారా మల్కపేట గ్రామంలో నిర్మితమవుతున్న మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు అనంతరం శివంగలపల్లి గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేశం అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని ఆయన అన్నారు.ఆయన వెంట మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ, బీజేపీ డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, బీజేపీ మండల ఉ ప అధ్యక్షులు చింతల పరుశురాం, చీకటి మధు,బీజేపీ నాయకులు పురుషోత్తం రావు, జవాజి తిరుపతి గౌడ్, జింక వెంకటి, పాక మహేష్, పాలకుర్తి శ్రీను, మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, చల్ల జితేందర్ రెడ్డి, ఎగ్గే మల్లేశం , నోముల భాస్కర్ రెడ్డి, బాలరాజు, ఎల్లమొల తిరుపతి, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నూతన బ్రేకర్ పనుల పరిశీలన...

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు....

రుద్రంగి, జనవరి 28 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో జరుగుతున్న నూతన బ్రేకర్ పనులను గ్రామ సర్పంచ్ గండి నారాయణ,మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతితో కలిసి కాంగ్రెస్ నాయకులు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రంలోని 33/11కెవి సబ్ స్టేషన్ లో బ్రేకర్ ప్రాబ్లమ్ తో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రైతులు,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తెలపడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 4 లక్షల 72 వేల రూపాయలతో నూతన బ్రేకర్ ఏర్పాటు కోసం నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా రైతులకు గృహా అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని హర్షం వ్యక్తం చేశారు.గతంలో నూతన సబ్ స్టేషన్ కొరకు దాదాపు 40 కోట్ల పై చిలుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు.నూతన బ్రేకర్ ఏర్పాటు కు నిధులు మంజూరు చేయడం పట్ల రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ఉపసర్పంచ్ అభిలాష్



నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగా నర్సయ్య, తరే లింగం, పల్లి గంగాధర్, కొమీరే శంకర్, దాసరి గంగ రజాం, దయ్యాల శ్రీను, ఎర్రం అరవింద్ ,గుగ్గిల్ల వెంకటేష్, పూదరి ప్రశాంత్, రత్నం, శీలం మీనయ్య , పున్నూరి శ్రీను మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# SC.ST ఉపాధ్యాయ సంఘం అద్యక్షులుగా ధర్మపురి శ్రీనివాస్ ఎన్నిక...



రుద్రంగి, జనవరి 28 (విజన్ ఆంధ్ర ): ప్రాథమిక పాఠశాల రుద్రంగి ఆవరణలో జరిగిన ఎస్సీ.ఎస్టి ఉపాధ్యాయ సంఘ నిర్మాణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రుద్రంగి మండల ఎస్సీ.ఎస్టీ సంఘం ఎన్నికల్లో దర్మపురి శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల రుద్రంగి ప్రధానోపాధ్యాయులు సంఘ అద్యక్షులుగా మరియు మామిడి తిరుపతి హనుమాన్ తండా ఉపాధ్యాయులు ప్రధాన కార్యదర్షిగా ఎన్నుకున్నారు.జిల్లా మహిళా ఉపాద్యక్షులుగా పిట్టల పూర్ణిమ, చెదల వరకళ లను ఎన్నుకోవడం జరిగినదని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కటుకూరి ముఖేష్ తెలిపారు. ఈ సందర్భంగా అద్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉ పాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ణూా ఇస్తూ్రా=జ ని వెంటనే ప్రకటించాలని 317 జివో వలన నష్టపోయిన ఉ పాధ్యాయులకు న్యాయం చేస్తూ వారి స్వంత జిల్లాలకు పంపాలని పెండింగ్ లో ఉన్న ఆర్థిక పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చావు లోను తల్లి ప్రేమ

## -మరణం లోను వీడని బంధం

## -ప్రమాదంలో తల్లి కూతుళ్లు మృతి

కాగజ్ నగర్ జనవరి 28(విజన్ ఆంధ్ర) : ట్రాక్టర్ అదుపుతప్పి పడిపోయిన ప్రమాదంలో తల్లి కూతుళ్లు మరణించిన చేదు ఘటన అందరిని కలచివేసింది. కొమరం భీం జిల్లా కౌటాల మండలం ముత్తంపేట్ గ్రామానికి చెందిన కస్తూరి రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి వారి బంధువుల ఇంటికి బొమ్మాపూర్ వెళ్లారు. వాళ్ళతో కలిసి ట్రాక్టర్ లో 25 మంది తో మేడారం జాతరకు బయలుదేరి,మహా ముత్తరం మండలం కాటారం మేడారం ప్రధాన రహదారిపై అటవీ ప్రాంతంలో రోడ్ పక్కన ట్రాక్టర్ దింపాడు, మళ్ళీ రోడ్ పై ఎక్కే క్రమంలో అదుపు తప్పి ట్రాలీ పల్టీ కొట్టింది.దాంతో తల్లి కస్తూరి సునీత (45) కూతురు అక్షిత (21)స్థలంలోనే మృతి చెందారు. తండ్రీ రమేష్ కు కాలు విరగటం తో హాస్పిటల్ లో చేర్పించారు. రమేష్ కుటుంబం కూలి పని చేసుకుంటూ కన్న కూతురు ఉన్నత చదువుల కోసం శ్రమించి జీవిస్తున్న సమయంలో కుటుంబాన్నీ విధి ప్రమాదం రూపంలో మార్చింది. రమేష్ కళ్ళ ముందే భార్య, కూతురు మృత్యువుతో పోరాడుతుంటే, కాలు విరిగి కాపాడు కోలేక తల్లాడిపోయాడు. కుటుంబాన్ని దూరం చేసుకొని ఒంటరి వాడుగా మిగిలి పోయానని కన్నీరు పెట్టుకున్నాడు.

భవిష్యత్తులో ఎదగాలన్న కోరిక ఆమెది





కూతురు అక్షిత పాఠశాల స్థాయి నుండే చదువులో కృషి పట్టుదల ఎక్కువ,10వ తరగతి మయూరి ప్రయివేట్ పాఠశాలలో చదివి మండల టాపర్ గా నిలిచింది. ఇంటర్మీడియట్ వరంగల్ లో పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాద్ లో టి టీ సీ చదువుతుంది.ఆమె పెట్టుకున్న లక్ష్యం మద్యలోనే ఆగి పోయింది.ఎంతో భవిషత్తు ఉన్న అక్షిత ప్రమాదంలో మృతి చెందటం పట్ల తోటి స్నేహితులు, బందువులు కంటతడి పెట్టుకున్నారు.

# అదనపు కమిషనర్ పర్యవేక్షణలో – దుండిగల్ సర్కిల్‌లో శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు

**ప్రధాన రోడ్లు, చౌరస్తాలు, వ్యాపార కేంద్రాల్లో శుభ్రత నియమాలు కఠినంగా అమలు; బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదు**

దుండిగల్, జనవరి 28 (విజన్ ఆంధ్ర): దుండిగల్ సర్కిల్-59లో జీహెచ్ఎంసి అదనపు కమిషనర్ జీ. శ్రీజన బుధవారం శానిటేషన్ కార్యక్రమాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఉదయం నుండే ప్రధాన రోడ్లు, చౌరస్తాలు, జంక్షన్ పాయింట్లను పూర్తిగా శుభ్రం చేయడానికి అధికారులు కృషి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీజన మాట్లాడుతూ చెత్తను రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేసిన వారిపై జరిమానాలు వేయాలన్నారు. ఇంట్లో తడి, పొడి చెత్త వేర్వేరు చేసి, జీహెచ్ఎంసి స్వచ్ఛ ఆటో ద్వారా సేకరించాలన్నారు. ఈ నియమాలు పాటించని వారిపై కఠినమైన జరిమానాలు విధిస్తామని స్పష్టంగా తెలిపారు. అదనంగా, రోడ్ల పక్కల చెట్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించడం, చెత్త నిల్వ చేసే ప్రదేశాలను గుర్తించడం వంటి చర్యల ద్వారా శుభ్రతను నిరంతరం కాపాడాలని సూచించారు. వ్యాపార సంస్థలు, హోటల్స్, షాపులు ఎలాంటి ప్లాస్టిక్ ఉపయోగించరాదు అని కూడా కమిషనర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ ఉపకమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, శానిటేషన్ విభాగం అధికారులు అన్వేష్ రెడ్డి, అశోక్ కుమార్, సానిటరీ పరిశీలకుడు సుభాష్, పర్యావరణ ఇంజనీరు సాత్విక్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కమిషనర్ పర్యవేక్షణలో చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ చర్యల వల్ల, దుండిగల్ సర్కిల్‌లో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన పరిసరాలు ఏర్పడతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై, చెత్త వేయకపోవడం, శుభ్రతను కాపాడడంలో ముందుకు రావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.





## యస్.టి. వో సత్యనారాయణ యాదవ్, కుమార స్వామి యాదవ్‌లకు ఘన సన్మానం

**బిసి ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలి...**

విజన్ ఆంధ్ర జనవరి 28 రాయికల్ : జగిత్యాల సబ్ ట్రెజరీ ఆఫీసర్ మానుక సత్యనారాయణ యాదవ్ ను, వెటర్నరీ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న వెల్పుగొండ కుమార స్వామి యాదవ్ లను తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘ పక్షాన రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, అప్పాల గంగయ్య యాదవ్, బీనవేని గంగన్న యాదవ్ లు ఘనంగా శాలువాలతో సత్కరించి భగవద్గీతలను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. బిసి ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలని, 24 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని కోరారు.

# గరిడపల్లి మండల సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం

**- నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడికి ఘన సన్మానం**

విజన్ ఆంధ్ర గరిడేపల్లి సూర్యపేట జిల్లా: గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నూతనంగా ఎన్నికైన సర్పంచుల పరిచయ కార్యక్రమం మరియు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సవాళ్లు, మరియు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయంపై సుదీర్ఘ చర్చ జరిగింది.

ప్రధానాంశాలు:

సమన్వయమే లక్ష్యం: గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, కార్యదర్శులు ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలని అధికారులు సూచించారు. సర్పంచులు తమ పనితీరులో ఎదురయ్యే సాధకబాధలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు నూతనంగా ఎన్నికైన సర్పంచులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గరిడపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన రాయినిగూడెం సర్పంచి గుండు రామాంజి గౌడ్ ను ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీఓ, సూపరింటెండెంట్ మరియు ఈసీ మేడం ప్రత్యేకంగా సన్మానించారు. పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, ఈజీఎస్ ( ఈజీఎస్) సిబ్బంది, మండలంలోని నూతన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా సర్పంచులు ప్రతిజ్ఞ చేశారు.



## నామినేషన్ల కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో, డీఎస్పీ

**-ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి**



కోదాడ, జనవరి 28 (విజన్ ఆంధ్ర): కోదాడ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు కావడంతో కోదాడ పురపాలక కార్యాలయంలోని కేంద్రాలను ఆర్డీవో సూర్యనారాయణ రావు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరు, బందోబస్తు ఏర్పాట్లను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభ్యర్థులు, అనుచరుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వాజిద్ తదితరులు ఉన్నారు.

## గరిడేపల్లిలో ఉత్సాహంగా 'సీఎం కప్' క్రీడలు

**మండల స్థాయి పోటీలు ప్రారంభం**

విజన్ ఆంధ్ర గరిడేపల్లి సూర్యపేట జిల్లా : గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా సీఎం కప్ (ముఖ్యమంత్రి కప్) మండల స్థాయి క్రీడలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను అధికారులు లాంఛనంగా ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి కమిటీ అధ్యక్షురాలు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీమతి ఆర్. సరోజ , ఉపాధ్యక్షులు మరియు మండల విద్యాశాఖాధికారి ( ఎంఈఓ) శ్రీ పి. చత్రు నాయక్,సభ్యులు మరియు తహసిల్దార్ శ్రీమతి ఎన్. స్రవంతి వ్యాయామ విద్య పర్యవేక్షకులు శ్రీ బి. హుస్సేన్ హాజరై క్రీడా జెండాను ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రధానంగా:

జట్టు క్రీడలు: కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్. వ్యక్తిగత క్రీడలు: అథ్లెటిక్స్ (పరుగు పందెం మరియు ఇతర మైదాన క్రీడలు). పాల్గొన్న ముఖ్యులు: ఈ క్రీడా ఉత్సవంలో వ్యాయామ ఉపాధ్యాయులు అంబేద్కర్, రాంప్రసాద్, సైదిరెడ్డి, బాబు, ప్రదీప్‌లతో పాటు మండల వనరుల కేంద్రం ప్రతినిధులు ( సి ఆర్.పి లు) ఆర్. రామకృష్ణ, అశోక్ కుమార్ మరియు మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడలు క్రమశిక్షణకు, ఆరోగ్యానికి ప్రతీకలని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎదగాలని అధికారులు ఆకాంక్షించారు.

**బిజెపి నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి అధ్వర్యంలో**

# 09వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమన్నారాయణ బిజెపి చేరిక

గద్వాల జనవరి 28(విజన్ ఆంధ్ర) : గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో 09వ వార్డు నుండి మాజీ కౌన్సిలర్ శ్రీమన్నారాయణ, 60 మంది యువకులు పెద్ద ఎత్తున బీజేపీ పార్టీ లోకి చేరడం జరిగింది. భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి గద్వాల మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి ఓ ఎస్ రెడ్డి , జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు శ్రీరామ్ బాలరాజు, తిరుమల మునీశ్వర్, సర్వ జనార్ధన్ ,నీలి రమేష్, కరదాసు, రమేష్ సంబారి, అజయ్, కొంకతి తిరుమలేష్, కొంకతి నవీన్ ,టి లక్ష్మణ్, బుదార్పు పరుశురాం, కిషోర్, పులిపాటి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి సాధ్యమని అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధి చేసుకుందామని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం అన్ని రంగాలలో ముందుకెళ్తుందని అన్నారు..కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతం కోసం అందరి కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం రామచంద్రరెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్ ,మరియు వీర బాబు తదితరులు పాల్గొన్నారు.







ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

గురువారం, జనవరి 29 - 2026




## కొలువు దీరిన ..

# కన్నెపల్లి వెన్నెలమ్మ..!



-అట్టహాసంగా ప్రారంభమైన మహా జాతర - కన్నెపల్లి నుంచి గద్దెలపై చేరి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు

- తొలిరోజు పోటెత్తిన భక్తులు- గద్దెల ప్రాంగణం కిటకిట - నేడు చిలుకల గుట్ట నుంచి సమ్మక్క రాక

2లో

## వరంగల్‌లోని చారిత్రక ఆలయాల..

# అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..!



-వరంగల్ కలెక్టర్ సత్యశారద

-వరంగల్ కోటలో నూతన మ్యూజియం అభివృద్ధిపై సమీక్ష

4లో

## బీఆర్ఎస్‌లోకి ..

# ఆరూరి రమేష్..



-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- కడియం శ్రీహరిపై సంచలన వ్యాఖ్యలు చేసిన ఆరూరి

- అభినందించిన మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి, సత్యావతిరాథోడ్

4లో

# కొలువుదీరిన కన్నెపల్లి వెన్నెలమ్మ

గద్దెలపై కొలువుదీరిన వనదేవత సారలమ్మ

అట్టహాసంగా ప్రారంభమైన మహాజాతర

కన్నెపల్లి నుంచి గద్దెలపైకి చేరిన సారలమ్మ

పగిడిద్దరాజు, గోవిందరాజులు కూడా..

ముగ్గురు వనదేవతల

చేరికతో మహాజాతర

అడవితల్లి ఒడిలో అద్భుత ఘట్టం


తొలిరోజు పోటెత్తిన భక్తులు..

గద్దెల ప్రాంగణం కిటకిట

నేడే చిలుకలగుట్ట

నుంచి సమ్మక్క రాక..

**వరంగల్ / మేడారం జనవరి28(విజన్ ఆంధ్ర) :** తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేవారం సమ్మక్క సహాజాతర బుధవారం అట్టహాసంగా ప్రారంభఅదేవిధ ఆరాధ్య దైవాల వేళ ములుగు అడవులు భక్తిపారవశ్యంలో మునిగిపోయాయి, నాలుగు రోజుల పాటు సాగే ఈ గిరిజన కుంభమేళాకు రోజు అంకురార్పణ జరిగింది. మహబూబాబాద్ జిల్లా పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును గెరను పూజారులు కాలినదకన మేదాకానికి తీసుకువచ్చారు. కొంచాయి నుంచి గోవిందరాజును మేడారం



గద్దెల వద్దకు చేర్చారు. ఈ

ముుగ్గురు

ద ై ఎ ల ు

బుధవారం సాయంత్రానికి గద్దెలపై కొలువుదీరారు. అలాగే సారలమ్మ కూడా గద్దెలపై కొలువుదీరింది. ముగ్గురు వన దేవతల ప్రతిష్ఠతో మహాజాతర అధికారకంగా ఆరంభమైందని పూజారులు అధికారికంగా ప్రకటించారు.

**-మిగతా మూడురోజుల వేడుకలు ఇలా...**

రెండవ రోజు గురువారం గిరిజన పూజారులు చిలుకల గుట్టలోని కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మవును తీసుకొన్ని గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ప్రభుత్వం తరపున ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గాల్లో కాల్పులు జరిపి వన దేవతను ప్రభుత్వ లాంఛనాలతో స్వాగతం పలుకనున్నారు. వన దేవతను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడో రోజూ శుక్రవారం అమ్మవార్లు సమ్మక్క సారక్క ఇద్దరూ. గద్ధెలపై కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తారు. నాలుగన రోజు శనివారం సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. ఈ పూజలను వంశపా రంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహిస్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని




సమర్పించుకోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం.

## -పక్కాగా ఏర్పాట్లు

మేడారం జాతరకు ఒక్క తెలంగాణ నుంచే కాక పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్ తో పాటు పలు రాష్ట్రాల నుంచి భక్తులు విచ్చేయనున్నారు. కోట్లా మంది భక్తులు వన దేవతలైన సమక్కమ సారక్కను దర్శించుకోనున్నారు. వారి త్యాగాలను, గిరిజన సంస్కృతిని సజీవంగా నిలబెడుతోంది. కాకతీయుల కాలం నుంచి ఇప్పటి వరకు మేడారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉండటం విశేషం. మహాజాతరలో మొత్తం 21 ప్రభుత్వ శాఖల అధికారులు. సిబ్బంది సమన్వయంతో విధుల్లో ఉన్నారు. జాతర ప్రాంతాన్ని జోన్లు, 42 సెక్టార్లుగా విభజించారు. సుమారు 42 వేల మంది సిబ్బంది సేవలందిస్తున్నారు. వాహనాల పార్కింగ్ కోసం 1,418 ఎకరాలను సిద్ధం చేశారు. భక్తుల ప్రయాణం కోసం టీజీఎస్ఆర్టీసీ 4,000 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. తాగునీరు. వైద్య సదుపాయాలు మెరుగుపరిచారు. మొత్తానికి అడవి తల్లి ఒడి మేడారం జాతరతో పరవశించిపోతోంది. కోయ గిరిజనుల ఆత్మగౌరవ నినాదం దిక్కులు పిక్కటిల్లుతోంది.













# వర్ధన్నపేటలో మొదలైన కండువాల జాతర

## మున్సిపల్ ఎన్నికల వేళ రసవత్తరంగా మారిన రాజకీయం

**వర్ధన్నపేట/జనవరి 28(విజన్ ఆంధ్ర):** రాష్ట్ర రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి వర్ధన్నపేట నియోజకవర్గంపై పడింది. త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రధాన పార్టీల మధ్య మొదలైన ఈ 'కండువల జాతర' నియోజకవర్గంలో ఎటు చూసినా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తిరిగి గులాబీ గూటికి చేరుతుండటం ఈ పరిణామాల్లో అత్యంత కీలకమైన అంశం. సుమారు 500 కార్ల భారీ ర్యాలీతో, వేలాది మంది అనుచరులతో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు తరలివెళ్లిన ఆరూరి రమేష్, కేసీఆర్, కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడం నియోజకవర్గంలో ఒక పెద్ద రాజకీయ ప్రకంపనగా మారింది. ఈ భారీ బలప్రదర్శన కేవలం ఒక పార్టీ మార్పు మాత్రమే కాదని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తన పట్టును నిరూపించుకోవడానికి ఆరూరి వేసిన బలమైన ఎత్తుగడగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

మరోవైపు, నియోజకవర్గంలో పట్టు కోల్పోకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వయంగా రంగంలోకి దిగడం విశేషం. ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వర్ధన్నపేట మాజీ ఎంపీటీసీ గుజ్జ వీరన్న వంటి నేతలు టీఆర్ఎస్‌లో చేరడం ద్వారా విపక్షాలకు గట్టి సవాల్ విసిరారు. అయితే, అధికార పక్షం కూడా ఏమాత్రం తగ్గడం లేదు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తనదైన శైలిలో వ్యూహరచన చేస్తూ ఇతర పార్టీల నుండి కీలక నేతలను ఆకర్షిస్తున్నారు. ప్రముఖ విద్యావేత్త దామోదర్‌ను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం ద్వారా, మేధావుల, విద్యావంతుల మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ఒక పార్టీ నుంచి మరో పార్టీకి, ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి నేతల వలసలతో వర్ధన్నపేట రాజకీయం ఒక చదరంగంలా మారింది. మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా సాగుతున్న ఈ పరిణామాలు



క్షేత్రస్థాయిలో ఓటర్లను సైతం విస్మయానికి గురిచేస్తున్నాయి. ఆరూరి రమేష్ వెంట వెళ్తున్న వేల సంఖ్యలోని కార్యకర్తలు, ఎర్రబెల్లి దయాకర్ రావు మార్గదర్శకత్వం, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధికారిక బలం.. ఈ మూడింటి మధ్య జరగనున్న పోరు రాష్ట్రంలోనే వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా మార్చేశాయి. రాబోయే రోజుల్లో ఈ కండువల జాతర ఇంకా ఎన్ని మలుపులు తిరుగుతుందో , ఈ రాజకీయ వలసలు ఏ పార్టీకి విజయాన్ని కట్టబెడతాయో వేచి చూడాలి

# జర్నలిస్టులకు టీ షర్ట్ లు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**వరంగల్ / మేడారం/మంగపేట, జనవరి 28(విజన్ ఆంధ్ర)** :మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు మంత్రి సీతక్క మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు జాతర కు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు 4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను



ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు.సమక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి. ఎస్. జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో తూనికలు కొలతల అధికారుల హల్ చల్

**వరంగల్ప్రతినిధి,జనవరి28(విజన్ ఆంధ్ర):** మేడారం మహా జాతరలో తూనికలు కొలతల శాఖ వరంగల్ జోన్ అసిస్టెంట్ కంట్రోలర్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలోని అధికారుల బృదం హల్ చల్ చేసింది. జాతర ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన బెల్లం, మాంసం, కోళ్ళు, చికెన్, కిరాణా, కూల్ డ్రింక్స్ దుకాణాలను తనిఖీ చేసి పలు జాగ్రత్తలు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు మాంసం, బెల్లం తక్కువ కొలతల రాళ్ళు వాడకుండా సరైన డిజిటల్ తూకాలు వాడాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి అమ్మకాలు పెంచుకోవాలన్నారు. మహా జాతరలో 20 దుకాణాలను తనిఖీ చేసి తక్కువ తూకం కలిగిన బరువులు వాడుతున్న ఆరుగురు దుకాణాదారులకు అపరాధ రుసుమును విధించారు. ఆయన వెంట వరంగల్ జోన్ అసిస్టెంట్



కంట్రోలర్ రాజేశ్వర్ రావు, ఉమ్మడి భూపాలపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీలత, ఖమ్మం జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ప్రవీణ్ కుమార్, వరంగల్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జనగాం జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఝాన్సీ, హన్మకొండ జిల్లా లీగల్ మెట్రాలాజీ అధికారి విశ్వేశ్వర్, మధిర లీగల్ మెట్రాలజీ అధికారి సుభాష్ సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**వర్ధన్నపేట,జనవరి 28 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాల్ కార్యాలయాల్లో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ముందుగా ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఆర్ వో లతో మాట్లాడి నామినేషన్లు తీసుకునేందుకు ఏమేమి ఏర్పాట్లు చేశారని, అవసరమైన అన్ని పత్రాలు, వార్డు రిజిస్టర్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే

అభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే ఎలా చేస్తారనీ ప్రశ్నించగా ఒక్కొక్కరిని పిలుస్తామని మిగతా వారు వేచి ఉండేందుకు బయట షామియానాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూడ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయా మున్సిపాలిటీల్లో నేటి (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, నామినేషన్ల ఉప సంహరణ తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, ఆర్డీఓలు సుమా, ఉమారాణి, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారంలో పనిచేయని మొబైల్ నెట్ వర్కులు

## భక్తులుమీడియా ప్రతినిధులకు తీవ్ర ఇబ్బందులు

## జియో పూర్తిగా డౌన్..ఎయిర్టెల్, బీఎస్ఎన్ ఎల్ నామమాత్రమే

## భారీ రద్దీతో టవర్లపై ఒత్తిడి.. భద్రత, అత్యవసర సమాచారానికి ఆటంకం

**వరంగల్ ప్రతినిధి.జనవరి28(విజన్ ఆంధ్ర):** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారలమ్మ మహాజా తరకు తరలివచ్చిన కోట్లాది భక్తులకు మొబైల్ నెట్ వర్క్ సమస్యలు పెద్ద తలనొప్పిగా మారాయి. మేడారం పరిసరాల్లో సెల్ సిగ్నల్స్ పూర్తిగా అస్తవ్యస్తంగా మారడంతో ఫోన్ కాల్స్, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. ముఖ్యంగా జియో నెట్వర్క్ పూర్తిగా డౌన్ కావడం భక్తుల్లో తీవ్ర అసంతృప్తిని రేపుతోంది.మేడారం జాతర ప్రాంతంలో జియో వినియోగదారులకు కాల్స్, డేటా పూర్తిగా అందుబాటులో లేవు. అత్యధికంగా ఉపయోగించే నెట్వర్క్ పనిచేయక పోవడంతో కుటుంబ సభ్యులను సంప్రదించలేక భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఇదే సమయంలో ఎయిర్టెల్ సిగ్నల్స్ ఫోన్లలో కనిపిస్తున్నప్పటికీ, కాల్స్ కనెక్ట్ కాకపో వడం, డయల్ చేసిన వెంటనే డ్రాప్ కావడం, వాయిస్ స్పష్టత లేకపోవడం వంటి సమస్యలు ఎదుర వుతున్నాయి. అత్యవసర సందర్భాల్లో సమాచారం చేరక పోవడం ఆందోళన కలిగిస్తోంది.

## మృతునికి నివాళులర్పించిన వర్ధన్నపేటఎమ్మెల్యే నాగరాజు, జిల్లా అధ్యక్షుడు అయూబ్



**ఐనవోలు, జనవరి 28 ( విజన్ ఆంధ్ర ) :**హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని పున్నేల్ గ్రామానికి చాట్ల ఎల్లస్వామి ఉదయం చింతకుంట క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు & వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ఆర్థిక సాయం అందజేసినారు.ఎమ్మెల్యే వెంట ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, పున్నేల్ గ్రామ కం టెస్టెంట్ సర్పంచ్ కత్తి సుధీర్ గౌడ్, , మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలిషా కాంగ్రెస్ నాయకులు చి టూరి అశోక్ తో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లోని చారిత్రక ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ కోటలో నూతన పురావస్తు మ్యూజియం అభివృద్ధిపై సమీక్ష**



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి28(విజన్ ఆంధ్ర):** వరంగల్ లోని చారిత్రక దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.వరంగల్ కోటలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పురావస్తు మ్యూజియం అభివృద్ధి పనులపై బుధవారం హనుమకొండలోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, ఇతర అధికారులతో కలిసి మ్యూజియం అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్పాయ్, సీపీవో అజిత్ రెడ్డి, పురావస్తు శాఖ అధికారులు, ఐ=జఐ (టీమ్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ అండ్ హెరిటేజ్) కార్యదర్శి అరవింద్ ఆర్య, తదితరులు పాల్గొని, వరంగల్ను టూరిజం హబ్గా తీర్చిదిద్దే దిశగా చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వరంగల్ పురావస్తు మ్యూజియంను వరంగల్ కోటలో నూతనంగా నిర్మించిన భవనానికి తరలించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. వరంగల్ కోటతో పాటు పరిసర వారసత్వ ప్రాంతాల్లో చేపట్టవలసిన మరమ్మత్తులు, అభివృద్ధి పనుల అంచనాల కోసం కుడా ఇంజనీరింగ్ విభాగం, హెరిటేజ్ శాఖలు సంయుక్తంగా త్వరలోనే స్థల పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు.వరంగల్ కోటలోని మ్యూజియం అభివృద్ధి లో భాగంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, ల్యాండ్స్కేపింగ్, విద్యుత్ సదుపాయాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.అలాగే మొగిలిచర్లలోని ఏకవీర దేవాలయ పునరుద్ధరణ, శాయంపేటలోని పాంచాలరాయ ఆలయ అభివృద్ధి, వరంగల్ కోటలోని శంభుని గుడి పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.వరంగల్ నగరానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటకాభివృద్ధికి దోహదపడే విధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు ఇంచార్జ్ టూరిజం ఆఫీసర్ అనిల్ కుమార్, తహసిల్దార్ శ్రీకాంత్, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్లో చేరిన ఆరూరి రమేష్..





**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్**

**కడియం శ్రీహరిపై సంచలన వ్యాఖ్యలు చేసిన ఆరూరి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి.జనవరి28(విజన్ ఆంధ్ర) :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ భారతీయ జనతా పార్టీకి షాకిస్తూ బుధవారం భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ మేరకు నగరంలోని తెలంగాణ భవన్లో ఆయనకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆరూరి రమేష్ కు మాజీ మంత్రులు హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావులు శుభాకాంక్షలు తెలిపి ఆలింగనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ.. చిన్నప్పుడు ఎవరైనా పిల్లవాడు ఇల్లు తప్పిపోయి తిరిగి వస్తే తల్లిదండ్రులు ఎంత సంబరపడతారో.. ఇవాళ ఇక్కడున్న పెద్దలు కూడా నన్ను చూసి అంతే సంబరపడుతున్నారని కామెంట్ చేశారు.

వరంగల్ జిల్లాలో అనేక మంది మీద బురదజల్లి, వారు రాజకీయంగా ఎదగకుండా చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డితో ములాఖాత్ అయ్యి, వరంగల్ జిల్లాలో అనేక మంది ఓటమికి కడియం కారణమయ్యారని ఆరోపించారు. అటువంటి పరిస్థితుల వల్లే తాను పార్టీ నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. కడియం శ్రీహరి లాంటి పాపాత్ముడు బయటకు వెళ్లిపోయాడు కాబట్టే, తిరిగి సొంత ఇంటికి రావాలని నిర్ణయం తీసుకున్నానని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పేర్కొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2026కు ఆర్థిక సాయం



**రాయపర్తి జనవరి 28 ( విజన్ ఆంధ్ర ):**జనవరి 29వ తేదీన గచ్చిబౌలిలో అథ్లెటిక్స్ స్టేడియంలో జరుగుతున్న ఎనిమిదవ తెలంగాణ రాష్ట్ర పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ 2026 కార్యక్రమానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత వరంగల్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ ఛాంపియన్షిప్ క్రీడల్లో విజయం సాధించిన దివ్యాంగా క్రీడాకారులకు ఫిబ్రవరి నెలలో ఒడిస్సా రాష్ట్రంలో జరిగే 24 వ జాతీయ పారా అథ్లెట్స్ ఛాంపియన్స్ 2026 లో పాల్గొంటారని గాడి పెళ్లి ప్రశాంత్ తెలంగాణ అథ్లెట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల్లో రాణిస్తూ మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

# ఆల్ఫోర్స్ వర్ధన్నపేట స్కూల్లో ముందస్తు సమ్మక్కసారక్క జాతర వేడుకలు





**వర్ధన్నపేట, జనవరి 28 ( విజన్ ఆంధ్ర ) :** తెలంగాణ గిరిజనుల ఆత్మగౌరవం, పోరాట చరిత్రకు ప్రతీకగా నిలిచిన సమ్మక్కసారక్క జాతరను ముందస్తుగా ఆల్ఫోర్స్ వర్ధన్నపేట స్కూల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తల్లి సమ్మక్క, కుమార్తె సారక్కలు ధైర్యం, త్యాగం, ధర్మానికి ప్రతిరూపాలని పేర్కొన్నారు. వారి పోరాట గాథ ప్రతి తరానికి స్ఫూర్తినిచ్చేదిగా నిలుస్తుందని తెలిపారు.

**తెలంగాణ గిరిజన ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్కసారక్క జాతర**
**డా. వి. నరేందర్ రెడ్డి**

ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన సమ్మక్కసారక్క జాతర, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఈ జాతర ద్వారా ప్రజల్లో ఐక్యత, సమానత్వం, సామాజిక న్యాయ భావనలు బలపడతాయని, ముఖ్యంగా గిరిజనుల సంస్కృతి, ఆచారాలు తరతరాలకు చేరుతాయని వివరించారు.

విద్యార్థులకు తెలంగాణ చరిత్ర, గిరిజనుల పోరాటాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముందస్తుగా ఈ జాతర వేడుకలను నిర్వహించడం జరిగిందని నరేందర్ రెడ్డి తెలిపారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడమే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సమ్మక్కసారక్కల చరిత్రను వివరిస్తూ ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఆల్ఫోర్స్ వర్ధన్నపేట స్కూల్ విద్యారంగంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# మేడారంలో పోలీస్ కమిషనర్ ఫోకస్






## మేడారం జాతర ట్రాఫిక్ పై క్షేత్ర స్థాయి పర్యవేక్షణ
## -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ / మేడారం, జనవరి 28(విజన్ ఆంధ్ర):** మేడారం జాతరకు తరలివస్తున్న వాహనాల రద్దీ బుధవారం భారీగా పెరగడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా జాతర ట్రాఫిక్ పై (నాలుగో సింహం ) వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రత్యేక ఫోకస్ పెట్టారు.

పస్రా, తాడ్వాయి మార్గమధ్యంలో వాహనాల రాకపోకలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయడంతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఆయా సెక్టార్ అధికారులకు సీపీసన్ ప్రీత్ సింగ్ పలు సూచనలు చేశారు.

# వినయ్ కుమార్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రదానం


## వినయ్ కి పలువురి అభినందనలు



**వరంగల్, జనవరి 28 ( విజన్ ఆంధ్ర )** :నగరంలో గల రంగశాయిపేట ప్రాంతానికి చెందిన కొట్టే వినయ్ కుమార్ ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐఏఎస్ , పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వినయ్ కుమార్ కు అవార్డు రావడం పట్ల సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు వినయ్ కుమార్ మాట్లాడుతూ చిన్ననాటి నుండి మా తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండేది నేను ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంలో రంగశాయిపేట లోని కాకతీయ సేవాసమితి స్వచ్ఛంద సంస్థ లో పలు ఆర్ వై ఎఫ్ అధ్యక్షుడిగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు అందించారు అవార్డు రావడం పట్ల ఆర్ వై ఎఫ్ మిత్రబృందం, కాకతీయ సేవా సమితి అధ్య క్షులు మండల నరసింహారాములు కోల రాము జక్కం దామోదర్ ఏలుగు రవికుమార్ బొలిశెట్టి కమలాకర్ బొల్లపెల్లి రాజు వీరభద్ర పరపతి సంఘం అధ్యక్షులు బక్కి వీరసాయి ప్రసాద్ జనతా పరపతి సంఘం అధ్యక్షులు కెడల మల్లేశం మిత్ర పరపతి సంఘం అధ్యక్షులు చిగిరి కుమారస్వామి జై హనుమాన్ అధ్యక్షులు పోశాల మల్లికార్జున్ వినాయక పరపతి సంఘం అధ్యక్షు లు బత్తిని వీరభద్రయ్య స్థానికులు అభినందనలు తెలి పారు.

# మేడారంలో కిటకిటలాడిన భక్తులు

**వరంగల్, జనవరి 28 ( విజన్ ఆంధ్ర )** :ములుగు జిల్లాలోని మేడారం జాతరలో సమ్మక్క సారలమ్మ గద్దెల దగ్గర భక్తులతో కిటకిటలాడిన ప్రాంగణం లో వేలాదిమంది భక్తులు సమ్మక్క సారమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు జంపన వాగులో స్నానాలు చేస్తూ భక్తుడు మృతి చెందారు.మేడారంలో గత సంవత్సరానికి కంటే ఈ సంవత్సరము ముందస్తు మొక్కులు చెల్లించుకున్న భక్తులు ఈ నేపథ్యంలో మేడారంలో రద్దీ లేకుండా సమ్మక్క సారమ్మ దర్శనం సజావుగా జరుగుతుందని అధికారులు తెలిపారు



# వనంలో వైభవం..

## మేడారం మొదటి రోజు ఉత్సవం!
## సారలమ్మ గద్దెపైకి రానున్న కీలక ఘట్టం





**వరంగల్ /ములుగు :** మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర మొదటి రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. జనవరి 28న అధికారికంగా ఆరంభమైన జాతరతో ములుగు జిల్లా అరణ్య ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడుతోంది. వనదేవతల దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు మేడారం బాట పట్టగా, అడవీ ప్రాంతం మొత్తం జనసంద్రాన్ని తలపిస్తోంది. జాతరలో తొలిరోజు సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ (సారక్క) తల్లిని గిరిజన పూజారులు సంప్రదాయ పద్ధతుల్లో మేడారం గద్దెపైకి తీసుకువచ్చే కీలక ఘట్టం జరగనుంది. ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. అమ్మవారి ఆగమనంతో జాతర వాతావరణం మరింత ఉత్సాహంగా మారనుంది.

### పూనకాలతో హోరెత్తిన మేడారం

అమ్మవార్ల రాకను పురస్కరించుకుని మేడారం వనం పూనకాలతో హోరెత్తుతోంది. భక్తులు శివాలూగుతూ, డప్పు చప్పుళ్లు, కొమ్ము బూరల నాదాల మధ్య ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగిపోయారు. అడవంతా భక్తి గీతాలతో మార్మోగుతోంది. ఇప్పటికే సమ్మక్క భర్త పగిడిదరాజు పూనుగొండ నుంచి, గోవిందరాజులు కొండాయి నుంచి మేడారం చేరుకున్నారు. ఈ దేవతలందరినీ తొలిరోజే గద్దెలపై ప్రతిష్ఠించనుండటం విశేషం. ఈ ఘట్టంతో మేడారం మహాజాతర పూర్తిస్థాయిలో ఉత్సవ శోభను సంతరించుకుంది.

మేడారం పరిసరాలన్నీ భక్తజన సంద్రంగా మారాయి. జంపన్న వాగులో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు. తమ బరువుకు సమానమైన బెల్లాన్ని (బంగారం) వనదేవతలకు సమర్పిస్తూ భక్తులు పునీతులవుతున్నారు. జాతరకు సుమారు కోటి నుంచి కోటిన్నర మంది భక్తులు వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు. మేడారం మహాజాతర తొలి రోజు భక్తి, ఉత్సాహం, సంప్రదాయాల సమ్మేళనంగా సాగుతోంది. రేపు చిలకలగుట్ట నుంచి ప్రధాన దేవత సమ్మక్క తల్లి గద్దెపైకి రానుండటంతో జాతర మరింత వైభవంగా కొనసాగనుంది.







